PRGI RNI : TGTEL/25/A5065
vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

విలేకరులు కావలెను!
మా వార్త సంధ్య పత్రిక మరియు CM NEWS TV టీవీ కోసం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
హైదరాబాద్ & అమరావతి
మరియు జిల్లాల వ్యాప్తంగా కావలెను.
CM NEWS For The People
విద్య, వైద్య, ఆరోగ్య, సామాజిక, రాజకీయ మరియు ప్రజా సమస్యలపై పరిశోధనాత్మక వార్తల సేకరణ కొరకు జిల్లా స్థాయి విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7396122101 vaarthasadhya@gmail.com
9951751662 epaper.vaarthasadhya.com

Published From : Rangareddy VOLUME : 01 Issue : 261 Friday, 11-09-2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-
Hyderabad, Mahbubnagar, Medak, Nalgonda, Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Khammam, Bhadradri Kothagudem , Mahabubabad, Medchal--Malkajgiri, Yadadri Bhuvanagiri, Suryapet, Siddipet

## భారత్ వద్ద 190 అణ్వాయుధాలు..!

- అమెరికా శాస్త్రవేత్తల నివేదికలో వెల్లడి
- కొత్త క్షిపణుల కోసం అదనంగా 30 వార్‌హెడ్స్
- 160 వార్‌హెడ్స్ తక్షణ ప్రయోగానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి
- ప్రభుత్వ సమాచారం, ఉపగ్రహ చిత్రాలతో అంచనా
- నిరంతరం అణ్వస్త్ర సామర్థ్యాన్ని ఆధునీకరిస్తున్న భారత్
- కొత్త ఆయుధ వ్యవస్థలను అందుబాటులోకి తెచ్చినట్లు నివేదిక
- గగనతల, భూ, సముద్ర ఆధారిత వ్యవస్థలకు అణ్వాయుధాలు
- 'ఇండియాస్ న్యూక్లియర్ వెపన్స్ 2026' పేరుతో నివేదిక
- హన్స్ క్రిస్టెన్‌సన్ ఆధ్వర్యంలో అణ్వాయుధాలపై అంచనా
- భారత్ అణ్వస్త్ర సామర్థ్యంపై అంతర్జాతీయంగా ఆసక్తి



02

## దాడులు ఆపకుంటే రంగంలోకి దిగుతాం

- సౌదీపై హౌతీల దాడులు.. పాక్ వార్నింగ్!
- మిత్ర దేశంపై దాడిని తీవ్రంగా ఖండించిన పాక్
- సౌదీకి అండగా నిలుస్తామన్న పాకిస్థాన్
- హౌతీలను నిలువరించాల్సిన బాధ్యత ఇరాన్‌దే
- దౌత్యంతో దాడులను ఆపించాలని సూచన
- పాక్--టర్కీ--సౌదీ కూటమి ఒప్పందం ప్రకారం చర్యలు
- ఒక దేశంపై దాడిని అందరిపై దాడిగా పరిగణిస్తాం
- హౌతీల దాడుల్లో 73 మందికి గాయాలు



02

# బీఆర్ఎస్ పై జనాగ్రహం

**ఫ్లాష్ సర్వేలో అదే వెల్లడి**


- మూడ్రోజుల బీఆర్ఎస్ తీరుపై ప్రజల్లో అసహ్యం
- అసెంబ్లీని అడ్డుకునేందుకు ఫామ్‌హౌస్‌లోనే కుట్ర
- ప్రభుత్వానికి, కాంగ్రెస్‌కే అనుకూలంగా పరిస్థితులు
- కుట్రలను ఐక్యంగా తిప్పికొట్టిన కాంగ్రెస్ సభ్యులు
- పోలీసుల్లో కేటీఆర్‌కు రేవంత్‌రెడ్డే కనిపించారు
- అందుకే పోలీసులపై ఆక్రోశంతో దాడులు
- మహిళా అధికారుల ముందు టీషర్టులు విప్పడం దారుణం
- సభాపతిని దూషించడం చరిత్రలో ఎప్పుడూ జరగలేదు
- మూడు రోజుల ఘటనలపై సమగ్ర విచారణ
- సభా చర్చల్లో సభ్యులంతా తప్పనిసరిగా పాల్గొనాలి
- నియోజకవర్గ సమస్యలను సభలో ప్రస్తావించాలి
- యువ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పనితీరుపై దృష్టి పెట్టాలి
- వచ్చే రెండేళ్ల పనితీరే రాజకీయ భవిష్యత్తుకు గీటురాయి
- సీఎల్పీ భేటీలో సీఎం ఏ రేవంత్‌రెడ్డి

– హైదరాబాద్

అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజున శాసనసభ ప్రధాన ద్వారం వద్ద, లోపల, బయటా కొనసాగిన పరిణామాలపై బీఆర్ఎస్ నాయకుల తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. దీనిపై ప్రభుత్వ ఆధ్వర్యంలో ఫ్లాష్ సర్వే నిర్వహించామని చెప్పారు. గురువారం హైదరాబాద్ లోని అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం

-మిగతా 2 లో






02

## మహిళలకు చైనా బంపర్ ఆఫర్!

- గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం వరకు ఉచిత వైద్యం
- వైద్య పరీక్షలు, స్కానింగ్‌లకు ఖర్చుల్లేవు
- మందులు, వైద్యుల సంప్రదింపులూ ఉచితమే
- సుఖ ప్రసవం, సిజేరియన్ ఖర్చులూ ప్రభుత్వమే భరిస్తుంది
- ఆరోగ్య బీమా పరిధిలోనే పూర్తి వైద్య సేవలు
- జననాల రేటు పెంచేందుకు షాంఘై కీలక నిర్ణయం
- జీవన వ్యయం, వైద్య ఖర్చులే ప్రధాన కారణం
- యువతను పిల్లల పెంపకం వైపు ప్రోత్సహించడమే లక్ష్యం



02

## జెలెన్‌స్కీపై డ్రోన్ దాడి..

- తృటిలో తప్పించుకున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు!
- విమానంపై డ్రోన్ దాడి జరిగిందన్న నార్వే ప్రధాని
- మోల్డోవా నుంచి బయలుదేరిన సమయంలో ఘటన
- దాడి నుంచి జెలెన్‌స్కీ సురక్షితంగా బయటపడ్డారు
- రష్యా డ్రోన్‌గా గుర్తించిన మోల్డోవా
- కొద్దిసేపు గగనతలాన్ని మూసివేసిన అధికారులు
- డ్రోన్‌ను కూల్చిన తర్వాత విమానానికి అనుమతి
- జెలెన్‌స్కీ ఇలాంటి పరిస్థితుల్లోనే జీవిస్తున్నారన్న నార్వే ప్రధాని



## కేంద్రం నిధులు రెండేండ్లుగా బంద్

- రూ.619 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిపేశారు
- రెండేండ్లుగా నిధులు రాక పంచాయతీలు ఇబ్బందులు పడ్డాయి
- పంచాయతీ ఎన్నికల తర్వాతే నిధులు విడుదలవుతున్నాయి
- ప్రస్తుతం గ్రామ పంచాయతీలకు నెలకు రూ.54 కోట్లు ఇస్తున్నాం
- పంచాయతీలకు సొంత ఆదాయం సమకూర్చుకునే అధికారం కల్పించాం
- నిధుల వినియోగంలో సర్పంచులకు వెసులుబాటు కల్పించాం
- జాతీయ, సహకార బ్యాంకులు, పోస్టాఫీసుల్లో నిధులు జమ చేసుకోవచ్చు
- ప్రైవేటు బ్యాంకుల్లో నిధులు జమ చేసేందుకు అవకాశం లేదు
- గ్రామసభ తీర్మానంతో నిధులను స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చు
- పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుకు ఉభయ సభల ఆమోదం

హైదరాబాద్

పదిహేనో ఆర్థిక సంఘం నిధులు కేంద్ర ప్రభుత్వం గతంలో రెండేండ్లపాటు పెండింగ్‌లో పెట్టిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. రూ.619 కోట్ల మేర నిలిపివేసిందని గుర్తుచేశారు. పంచాయతీ ఎన్నికల తర్వాత ఇటీవల నిధులు విడుదల అవుతున్నాయని చెప్పారు. ఆ కాలంలో పంచాయతీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయన్నారు. ప్రస్తుతం గ్రామ


-మిగతా 2 లో

## బ్రిక్స్ సదస్సుకు సర్వం సిద్ధం

- రేపట్నుంచి రెండ్రోజుల పాటు శిఖరాగ్ర సదస్సు
- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ సహా గ్లోబల్ సౌత్ నేతల హాజరు
- ఏడేళ్ల తరువాత జిన్‌పింగ్ ఇండియాకు రావడం ఇదే తొలిసారి
- ప్రధాని మోడీతో జిన్‌పింగ్ ముఖాముఖి చర్చించే అవకాశం

02




## నేడు బ్యాంకు ఉద్యోగుల సమ్మె

- 5 రోజుల పనిదినాలకు డిమాండ్
- దేశవ్యాప్తంగా బ్యాంకు సేవలకు అంతరాయం
- వరుస సెలవులతో నాలుగు రోజులు ఇబ్బందులు
- ప్రైవేటీకరణ ప్రయత్నాలు నిలిపివేయాలని డిమాండ్
- ఉద్యోగుల ప్రోత్సాహకాలపై సమీక్షకు పట్టుబాటు
- ఏటీఎంలు, డిపాజిట్ యంత్రాలు వినియోగించుకోవాలని సూచన
- డిమాండ్లు పరిష్కరించకపోతే ఈ నెల 28, 29, 30న సమ్మె
- అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు హెచ్చరిక

న్యూఢిల్లీ,

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలంటూ బ్యాంకు యూనియన్లు శుక్రవారం దేశవ్యాప్తంగా సమ్మెను చేపడుతున్నాయి. శని, ఆదివారాలతోపాటు సోమవారం వినాయక చవితి కావటంతో వరుసగా నాలుగు రోజులపాటు బ్యాంక్ సేవలకు అంతరాయం కలుగనున్నది. వారానికి ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అమలు సహా పలు డిమాండ్లపై యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ఈ నెల 11 దేశవ్యాప్త సమ్మె నిర్వహించనుండటంతో తమ బ్యాంకు శాఖలు మూతపడనున్నాయని ఎస్‌బీఐ ఒక ప్రకటనలో తెలిపింది. నగదు అవసరాల కోసం

-మిగతా 2 లో

# రూ.250 కోట్ల భూమి.. రూ.7 కోట్లకేనా?

**బీజేపీ, కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనం?**

**ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ మాయాజాలం**


- ఈడీ, ఐటీ, సీబీఐలు మాపైనే కేసులు పెడతాయా?
- టెస్సెరాక్ట్ కంపెనీకి భూకేటాయింపులపై కేటీఆర్ ప్రశ్నలు
- తుక్కుగూడలో భూములను పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు
- సీఎం కుటుంబానికి భూములు, రాయితీలు ఇవ్వడం అధికార దుర్వినియోగం కాదా?
- కుటుంబ పాలన, ప్రయోజనాల సంఘర్షణపై నిలదీత
- ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో కుటుంబ సంస్థలపై ప్రశ్నలు
- ఇజ్రాయిల్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌తో ఒప్పందంపై స్పష్టత ఇవ్వాలి
- భూకేటాయింపులు, ఫ్యూచర్ సిటీపై అసెంబ్లీలో ప్రశ్నిస్తాం
- సస్పెండ్ చేసి బయటకు పంపారు.. అందుకే భూముల వద్దకు వచ్చాం
- పెట్టుబడిదారులు న్యాయపరమైన అంశాలను పరిశీలించాలి

రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

సీఎం రేవంత్‌రెడ్డి తమ్ముడు కొండల్ రెడ్డి టెస్సెరాక్ట్ కంపెనీకి రూ.250 కోట్ల విలువైన భూమిని రూ.7 కోట్లకే కేటాయించిన వ్యవహారంపై బీజేపీ, కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు స్పందించడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. 'ఈడీ, ఐటీ, సీబీఐలు మాపై కేసులు పెట్టడానికే ఉన్నాయా? అధికారంలో ఉన్నవారి వ్యవహారాలు కనిపించడం లేదా' అని నిలదీశారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రాంతంలో కొండల్ రెడ్డి టెస్సెరాక్ట్ కంపెనీకి ప్రభుత్వం కేటాయించిన

-మిగతా 2 లో





02


## మాజీ ప్రేయసిలా ఆప్ వ్యవహరిస్తోంది!

- సర్ వివాదంపై రాఘవ్ చద్దా ఘాటు వ్యాఖ్యలు
- పార్టీని వీడినా నా వెంటపడుతోంది
- పగలు, రాత్రి నా పేరే కలవరిస్తోంది
- నా గురించి ఆప్ కలలు కంటోంది
- ఢిల్లీ ఓటర్ల జాబితాలో నా పేరు ఎలా వచ్చిందన్న ప్రశ్నలు
- ఫామ్-6ను బహిర్గతం చేయాలని ఈసీకి డిమాండ్
- అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం ఇవ్వాలన్న అనురాగ్ ధండా
- సెప్టెంబర్ 1--7 దరఖాస్తుల్లో చద్దా పేరు లేదని వెల్లడి
- ఏప్రిల్ 24న బీజేపీలో చేరిన రాఘవ్ చద్దా

vaartha sandhya వార్త సంధ్య తెలుగు దిన పత్రిక నిజం నిర్భయంగా మీ ముందుకు vaarthasadhya@gmail.com epaper.vaarthasadhya.com

# భారత్ వద్ద 190 అణ్వాయుధాలు..!


- o అమెరికా శాస్త్రవేత్తల నివేదికలో వెల్లడి
- o కొత్త క్షిపణుల కోసం అదనంగా 30 వార్‌హెడ్స్
- o 160 వార్‌హెడ్స్ తక్షణ ప్రయోగానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి
- o ప్రభుత్వ సమాచారం, ఉపగ్రహ చిత్రాలతో అంచనా
- o నిరంతరం అణ్వస్త్ర సామర్థ్యాన్ని ఆధునీకరిస్తున్న భారత్
- o కొత్త ఆయుధ వ్యవస్థలను అందుబాటులోకి తెచ్చినట్లు నివేదిక
- o గగనతల, భూ, సముద్ర ఆధారిత వ్యవస్థలకు అణ్వాయుధాలు
- o 'ఇండియాస్ న్యూక్లియర్ వెపన్స్ 2026' పేరుతో నివేదిక
- o హన్స్ క్రిస్టెన్‌సన్ ఆధ్వర్యంలో అణ్వాయుధాలపై అంచనా
- o భారత్ అణ్వస్త్ర సామర్థ్యంపై అంతర్జాతీయంగా ఆసక్తి



వాషింగ్టన్:
భారత్ వద్ద సుమారు 190 అణ్వాయుధాలు ఉన్నట్లు అమెరికాకు చెందిన ఫెడరేషన్ ఆఫ్ అమెరికన్ సైంటిస్ట్స్ తన రిపోర్టులో పేర్కొన్నది. దీంట్లో అదనంగా కొత్త క్షిపణుల కోసం 30 వార్‌హెడ్స్ ఉన్నట్లు తెలిపింది. ప్రభుత్వ డేటా, కమర్షియల్ శాటిలైట్ ఇమేజ్‌లు, ఓపెన్ సోర్స్‌ల ద్వారా ఆ అంచనా వేసినట్లు ఎఫ్ఏఎస్ వెల్లడించింది. భారత్ వద్ద ఉన్న అణ్వస్త్ర సామర్థ్యం, వ్యూహం ప్రకారం .. ఆ దేశం ఇప్పటికే 190 న్యూక్లియర్ వార్‌హెడ్స్ ఉత్పత్తి చేసినట్లు అంచనా వేస్తున్నామని ఎఫ్ఏఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హన్స్ క్రిస్టెన్‌సన్ తెలిపారు. ఇండియాస్ న్యూక్లియర్ వెపన్స్ 2026 టైటిల్‌తో అణ్వస్త్రాలపై ఓ రిపోర్టును బుధవారం రిలీజ్ చేశారు.ఆపరేషనల్ లాంచింగ్ కోసం భారత్ అమ్ములపొదిలో 160 న్యూక్లియర్ వార్‌హెడ్స్ ఇప్పటికిప్పుడు సిద్ధంగా ఉన్నాయని, కొత్తగా తయారీ అవుతున్న క్షిపణుల కోసం అదనంగా మరికొన్ని వార్‌హెడ్స్ ఉన్నట్లు రిపోర్టులో తెలిపారు. ఇండియా తన అణ్వస్త్ర సామర్థ్యాన్ని నిరాంతరాయంగా ఆధునీకరిస్తున్నట్లు ఆ ఆర్టికల్‌లో పేర్కొన్నారు. గడిచిన కొన్నేళ్లలో కొత్తగా వెపన్ సిస్టమ్స్ వచ్చినట్లు తెలిపారు. ఎయిర్‌క్రాఫ్ట్, ల్యాండ్ డెలివరీ, సీ బేస్డ్ సిస్టమ్స్‌కు తగిన రీతిలో అణ్వాయుధాలు ఉన్నట్లు రిపోర్టులో తెలిపారు.

# దాడులు ఆపకుంటే రంగంలోకి దిగుతాం


- o సౌదీపై హౌతీల దాడులు.. పాక్ వార్నింగ్!
- o మిత్ర దేశంపై దాడిని తీవ్రంగా ఖండించిన పాక్
- o సౌదీకి అండగా నిలుస్తామన్న పాకిస్థాన్
- o హౌతీలను నిలువరించాల్సిన బాధ్యత ఇరాన్‌దే
- o దౌత్యంతో దాడులను ఆపించాలని సూచన
- o పాక్--టర్కీ--సౌదీ కూటమి ఒప్పందం ప్రకారం చర్యలు
- o ఒక దేశంపై దాడిని అందరిపై దాడిగా పరిగణిస్తాం
- o హౌతీల దాడుల్లో 73 మందికి గాయాలు



సౌదీ అరేబియాపై హౌతీ ఉగ్రవాద సంస్థ దాడులకు దిగింది. దీంతో తమ మిత్ర దేశం, తాజా మక్కా కూటమిలో సభ్య దేశమైన సౌదీపై జరుగుతున్న ఈ దాడిని పాకిస్తాన్ ఖండించింది. ఈ దాడులు ఇలాగే కొనసాగితే తాము కూడా దాడి చేస్తామని పాకిస్తాన్ హెచ్చరించింది. ప్రస్తుతం ఇరాన్, అమెరికా యుద్ధం తీవ్రతరమవుతున్న సంగతి తెలిసిందే. ఇరాన్, అమెరికా పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఇదే సమయంలో ఇరాన్‌కు మద్దతుగా యెమెన్‌కు చెందిన ఉగ్రసంస్థ హౌతీ.. సౌదీ అరేబియాపై దాడి చేస్తోంది.ఇతర గల్ఫ్ దేశాలపై కూడా దాడికి దిగుతోంది. దీంతో ఈ దాడులపై పాకిస్తాన్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఎందుకంటే.. ఇటీవలే పాకిస్తాన్, టర్కీ, సౌదీ అరేబియా కలిసి మక్కాలో ఒక కూటమిగా ఏర్పడ్డాయి. ఈ మూడు దేశాలు కలిసి సైనిక, రక్షణ పరమైన ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం ఈ మూడు దేశాల్లోని ఏ దేశంపై దాడి జరిగినా అది తమ అందరిపై జరిగిన దాడిగానే పరిగణిస్తామని ఇటీవల ఒప్పందం సందర్భంగా ప్రకటించాయి. కూటమిలోని ఒక దేశానికి మద్దతుగా, మిగతా దేశాలు కూడా దాడి చేస్తామని ప్రకటించాయి. ఈ ఒప్పందం ప్రకారం.. ప్రస్తుతం సౌదీపై ఇరాన్ మద్దతుదారులైన హౌతీలు దాడి చేస్తుండటంతో పాకిస్తాన్ ఖండిస్తోంది. సౌదీ అరేబియాపై హౌతీలు జరుపుతున్న దాడుల్ని ఆపాలని హెచ్చరించింది. లేకుంటే, సౌదీకి మద్దతుగా పాకిస్తాన్ రంగంలోకి దిగుతుందని తెలిపింది. ఇదే సమయంలో ఇరాన్‌కు కీలక సూచన చేసింది. హౌతీలు సౌదీ అరేబియాపై దాడికి దిగకుండా చూడాల్సిన బాధ్యత ఇరాన్‌దేనని తేల్చిచెప్పింది. ఇందుకోసం ఇరాన్ తమ అధికారాన్ని, దౌత్యాన్ని ఉపయోగించాలని సూచించింది. లేకుంటే తమ కూటమి (పాక్, టర్కీ, సౌదీ) కలిసి దాడులు చేస్తామని పాక్ వెల్లడించింది. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని పాక్ తేల్చిచెప్పింది. ఇక, సౌదీపై హౌతీలు జరిపిన దాడుల్లో 73 మందికి గాయాలయ్యాయి. మరోవైపు సౌదీ కూడా హౌతీలు ఉన్న యెమెన్‌పై దాడికి దిగుతోంది.

# మహిళలకు చైనా బంపర్ ఆఫర్!

- -గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం వరకు ఉచిత వైద్యం
- -వైద్య పరీక్షలు, స్కానింగ్‌లకు ఖర్చుల్లేవు
- -మందులు, వైద్యుల సంప్రదింపులూ ఉచితమే
- -సుఖ ప్రసవం, సిజేరియన్ ఖర్చులూ ప్రభుత్వమే భరిస్తుంది
- -ఆరోగ్య బీమా పరిధిలోనే పూర్తి వైద్య సేవలు
- -జననాల రేటు పెంచేందుకు షాంఘై కీలక నిర్ణయం
- -జీవన వ్యయం, వైద్య ఖర్చులే ప్రధాన కారణం
- -యువతను పిల్లల పెంపకం వైపు ప్రోత్సహించడమే లక్ష్యం



డైనమిక్ బ్యూరో :
కొన్నేండ్లుగా చైనా జనాభా క్షీణత సమస్యను ఎదుర్కొంటున్నది. పెరిగిన ఖర్చుల నేపథ్యంలో పిల్లలను కనేందుకు ఎవరూ ఇష్టపడటం లేదు. దీంతో ఆ దేశంలో యువకుల సంఖ్య దారుణంగా పడిపోయింది. ఈ క్రమంలో జననాల రేటును పెంచే దిశగా చైనా కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా దేశంలోనే అత్యంత కీలక వాణిజ్య నగరమైన షాంఘై మున్సిపల్ యంత్రాంగం మహిళలకు భారీ ఊరటనిచ్చే సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. మహిళలు గర్భం దాల్చిన సమయం నుంచి ఆస్పత్రిలో ప్రసవం జరిగి బిడ్డ జన్మించేంత వరకూ అయ్యే మొత్తం వైద్య ఖర్చులను ఉచితంగా అందించాలని నిర్ణయించింది.

**ప్రభుత్వ ఆరోగ్య బీమా పరిధిలోనే..**

గర్భధారణ సమయంలో నిర్వహించే సాధారణ వైద్య పరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లు, నిపుణులైన వైద్యుల సంప్రదింపులు, మందులు, సుఖ ప్రసవం, సిజేరియన్ డెలివరీల వరకు ఆస్పత్రిలో అయ్యే సమస్త ఖర్చులను స్థానిక ప్రభుత్వ ఆరోగ్య బీమా పరిధిలోనే భరించనున్నట్లు చైనా ప్రకటించింది. ఆ దేశంలో యువత వివాహాలు, పిల్లల పెంపకానికి ముందుకు రాకపోవడానికి ఆకాశాన్నంటుతున్న జీవన వ్యయం, అధిక ఆరోగ్య ఖర్చులే ప్రధాన కారణమని నిపుణులు గుర్తించారుమోల్డోవా ప్రభుత్వం కూడా ఈ ఘటన జరిగినట్లు తెలిపింది. ఆయన విమానంపై జరిగిన దాడిలో ఉపయోగించింది రష్యా డ్రోన్ అని వివరించింది. ఈ డ్రోన్ దాడి తర్వాత అక్కడి ఎయిర్‌స్పేస్‌ను మోల్డోవా కొంతసేపు మూసేసింది. ఈ ఘటనతో జెలెన్‌స్కీ కూడా అక్కడే ఉండిపోయారు. అయితే, ఈ డ్రోన్‌ను అక్కడి సైన్యం కూల్చేసిన తర్వాత ఆయన విమానం వెళ్లేందుకు అధికారులు అనుమతించారు.

# రూ.250 కోట్ల భూమి.. రూ.7 కోట్లకేనా?

(మొదటి తరువాయి)

భూములను గురువారం కేటీఆర్ నేతృత్వంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పరిశీలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఏటీఎంగా మారిందని ప్రధాని చెబుతున్నారు. మరి తెలంగాణను కొల్లగొడు తున్నారని ఆరోపిస్తున్నప్పుడు దొంగలను పట్టుకోవాల్సిన హోంమంత్రి ఎక్కడున్నారు...? ఇంత పెద్ద వ్యవహారం జరుగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు' అని ప్రశ్నించారు. సీఎం కుటుంబ సభ్యులకు ప్రభుత్వ భూములు, రాయితీలు, మినహాయింపులు ఇవ్వడం అధికార దుర్వినియోగం కాదా, ప్రయోజనాల సంఘర్షణ కాదా, కుటుంబ పాలన కాదా అని ఆయన నిలదీశారు. ఎనుముల జగదీశ్వర్‌రెడ్డికి సంబంధించిన సంస్థకు రూ.1,000 కోట్ల పెట్టుబడి పేరుతో ప్రభుత్వ రాయితీలు, భూము లు, మినహాయింపులు కల్పించే వ్యవహా రంపైనా ప్రశ్నలు సంధించారు. సీఎం సోదరుడి సంస్థ ఇజ్రాయిల్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌తో చేసుకున్న ఒప్పందంపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలు కేంద్ర ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలకు లోబడి ఉంటాయని అన్నారు. ఈ రంగంలోనూ అధికారానికి దగ్గరగా ఉన్న కుటుంబాలకు ప్రయోజనాలు కల్పిస్తున్నారన్న ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి కుటుంబానికి చెందిన సంస్థలతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబానికి చెందిన సంస్థలు కూడా ఏరోస్పేస్, డిఫెన్స్ రంగంలోకి రావడంపై పూర్తి వివరాలు వెల్లడించాలని కోరారు. శాసనసభలో ఈ భూకేటాయింపులు, ఫ్యూచర్ సిటీ, ప్రభుత్వ విధానాలపై ప్రశ్నిస్తామనే తమను సస్పెండ్ చేసి బయటకు పంపారని ఆరోపించారు. అందుకే మీ తమ్ముడికి ఇచ్చిన భూమి వద్దకే వచ్చామని, ఇక్కడి నుంచే ప్రజల తరఫున ప్రశ్నిస్తున్నామని అన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రభుత్వం రియల్ ఎస్టేట్ మాయా జాలం నడుపుతున్నదని ఆరోపించారు. గతంలో ఫార్మాసిటీ కోసం నిర్దిష్ట షరతులతో భూసేకరణ జరిగిందని, ఆ భూములను ఇప్పుడు ఇతర కార్యకలాపాలకు వినియోగిం చడం చట్టపరంగా ప్రశ్నార్థకమని తెలిపారు. ఫ్యూచర్ సిటీ పేరుతో పెట్టుబడులు పెడుతున్న పారిశ్రామికవేత్తలు ఈ న్యాయపరమైన అంశాలను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పై జనాగ్రహం

(మొదటి తరువాయి)

వారికి దిశా నిర్దేశం చేశారు. తమ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఏకరువు పెట్టారు. వాటిని ప్రజలకు వివరించేందుకు వీలుగా పెద్ద ఎత్తున సభను నిర్వహిస్తామని తెలిపారు.అదే సమయంలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మూడ్రోజులపాటు జరిగిన బీఆర్ఎస్ నేతల హైడ్రామాపై చేపట్టిన ఫ్లాష్ సర్వేలో అనేక అంశాలు వెల్లడయ్యాయని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తీరు, ఆ పార్టీకి చెందిన సభ్యుల ప్రవర్తనను ప్రజలు అసహ్యించుకుంటున్నారనే విషయం సర్వేలో తేలిందన్నారు. మూడ్రోజుల్లో గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సస్పెన్షన్, లైంగిక వేధింపుల కేసు నమోదు తదితరాంశాలకు సంబంధించి సోషల్ మీడియాలో వచ్చే వార్తలను నమ్మొద్దని సూచించారు. పరిస్థితి ప్రభుత్వానికి, కాంగ్రెస్‌కే అనుకూలంగా ఉందని సీఎం వ్యాఖ్యానించారు. శాసనసభ, మండలిలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సభ్యులు అనుసరిస్తున్న తీరుపై ఆయన ఈ సందర్భంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరగకుండా ఉండేందుకు, సభను అడ్డుకునేందుకు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాం హౌజ్ లోనే కుట్రలు పన్నారని ఆరోపించారు. అధికారం పోయినా అహంకారం వీడని బీఆర్ఎస్ నాయకులు పోలీసు అధికారులను, ప్రజా ప్రతినిధులను దూషించి మూడు రోజులపాటు సభలో గందరగోళం సృష్టించారని గుర్తుచేశారు. అధికారులపై అనుచితంగా వ్యవహరించడం, మహిళా అధికారుల ముందు టీషర్టులు విప్పి ఇబ్బంది కలిగించటం లాంటి చర్యలతో బీఆర్ఎస్ దుందుడుకు చర్యలు పరాకాష్టకు చేరాయన్నారు. శాసన సభాపతిని అత్యంత అభ్యంతరకరంగా దూషించటం చరిత్రలో ఎప్పుడూ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ సిబ్బందిలో రేవంత్ రెడ్డి కనిపించినట్టు కేటీఆర్ అక్రోశంతో ఊగిపోయి... వారిపై దాడులు చేయించారని ఎద్దేవా చేశారు. జరిగిన దాడులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యక్రమం చేపడితే దళితులు నడిచిన నేలను శుద్ధి చేసి అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ కుట్రలను శాసనసభలోపల, బయటా బలంగా తిప్పి కొట్టి, ప్రభుత్వంపై జరిగిన కుట్రను ప్రజలకు విడమరిచి చెప్పారంటూ ఆయన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అభినందించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు వీలుగా మూడు రోజులపాటు జరిగిన అన్ని సంఘటనలపై విచారణ చేపట్టామని తెలిపారు.

**చర్చల్లో పాల్గొనండి**

శాసనసభ, మండలిలో జరిగే చర్చల్లో తప్పనిసరిగా పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సభ్యులను ఆదేశించారు. సభలో హాజరు శాతం తగ్గకుండా చూసుకోవాలని, అన్ని రోజులూ సభ్యుల హాజరు సంపూర్ణంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన హోదాను సరైన విధంగా ఉపయోగించుకోకపోతే భవిష్యత్ లో రాజకీయంగా రాణించలేరంటూ యువ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అప్రమత్తం చేశారు. అందరికీ వెసులుబాటుగా ఉండాలనే ఉద్దేశంతో అత్యంత చారిత్రక భవనంలో శాసన మండలి నిర్వహిస్తున్నామనీ, అసెంబ్లీలో సెంట్రల్ హాల్ ను ప్రారంభించుకుని మాజీ శాసన సభాపతి దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు పెట్టుకున్నామని ఆయన గుర్తుచేశారు. సభల్లో నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను ప్రస్తావించాలని సీఎం సూచించారు. కాంగ్రెస్ నుంచి ఎదిగిన మాజీ మంత్రులు సునీతా లక్ష్మా రెడ్డి, సబితా ఇంద్రా రెడ్డి కాంగ్రెస్ కే నష్టం చేయాలని చూస్తున్నారంటూ తప్పుపట్టారు. తమ పార్టీ అవకాశం ఇవ్వకపోతే వారు రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదిగేవారా? అని ఆయన ప్రశ్నించారు.

# జెలెన్‌స్కీపై డ్రోన్ దాడి..

- o తృటిలో తప్పించుకున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు!
- o విమానంపై డ్రోన్ దాడి జరిగిందన్న నార్వే ప్రధాని
- o మోల్డోవా నుంచి బయలుదేరిన సమయంలో ఘటన
- o దాడి నుంచి జెలెన్‌స్కీ సురక్షితంగా బయటపడ్డారు
- o రష్యా డ్రోన్‌గా గుర్తించిన మోల్డోవా
- o కొద్దిసేపు గగనతలాన్ని మూసివేసిన అధికారులు
- o డ్రోన్‌ను కూల్చిన తర్వాత విమానానికి అనుమతి
- o జెలెన్‌స్కీ ఇలాంటి పరిస్థితుల్లోనే జీవిస్తున్నారన్న నార్వే ప్రధాని



న్యూఢిల్లీ:
ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీపై డ్రోన్ దాడి జరిగింది. ఈ విషయాన్ని నార్వే ప్రధాని జోనార్ గర్ స్టోర్ వెల్లడించారు. జెలెన్‌స్కీ ప్రయాణిస్తున్న విమానంపై డ్రోన్ దాడి జరిగిందని, ఈ దాడి నుంచి ఆయన తృటిలో తప్పించుకున్నారని జోనార్ వివరించారు. ఈ ఘటనకు సంబంధించి ఆయన వెల్లడించిన వివరాలు ఇవి.నార్వే కింగ్ హరాల్డ్ వి ఇటీవల మరణించారు. ఆయన అంత్యక్రియల కోసం జెలెన్‌స్కీ.. యూరప్ దేశమైన మోల్డోవా నుంచి నార్వే రాజధాని ఓస్లోకు విమానంలో వచ్చారు. అయితే, మంగళవారం సాయంత్రం మోల్డోవా నుంచి ఆయన విమానం బయల్దేరుతుండగా.. ఆ విమానంపై ఒక డ్రోన్ దాడి చేసిందని నార్వే ప్రధాని జోనాస్ తెలిపారు. అయితే, ఈ దాడి నుంచి జెలెన్‌స్కీ తప్పించుకున్నట్లు చెప్పారు. అతడు ప్రస్తుతం ఇలాంటి పరిస్థితుల్లోనే బతుకుతున్నాడని జోనాస్ తెలిపారు. అయితే, జెలెన్‌స్కీ ప్రయాణించిన విమానం, ఆ డ్రోన్ ఎంత దగ్గరగా వచ్చింది వంటి వివరాల్ని ఆయన వెల్లడించలేదు.

# నేడు బ్యాంకు ఉద్యోగుల సమ్మె

(మొదటి తరువాయి)

ఏటీఎంలు, డిపాజిట్ వెండింగ్ మెషిన్లను వినియోగించుకోవాలని ఖాతాదారులకు సూచించింది. బ్యాంకుల పనితీరు ఆధారంగా ఉద్యోగులకు చెల్లించే ప్రోత్సాహకాలను సమీక్షించాలని, ప్రైవేటీకరణ ప్రయత్నాలను నిలిపివేయాలన్న డిమాండ్లతో యూఎఫ్‌బీయూ ఈ సమ్మెకు పిలుపునిచ్చింది. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో మరోసారి సమ్మె చేస్తామని తెలిపింది. అప్పటికీ కేంద్ర ప్రభుత్వం దిగి రాకుంటే అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని బ్యాంకు యూనియన్లు హెచ్చరిస్తున్నాయి.

# మాజీ ప్రేయసిలా ఆప్ వ్యవహరిస్తోంది!

- -సర్ వివాదంపై రాఘవ్ చద్దా ఘాటు వ్యాఖ్యలు
- -పార్టీని వీడినా నా వెంటపడుతోంది
- -పగలు, రాత్రి నా పేరే కలవరిస్తోంది
- -నా గురించి ఆప్ కలలు కంటోంది
- -ఢిల్లీ ఓటర్ల జాబితాలో నా పేరు ఎలా వచ్చిందన్న ప్రశ్నలు
- -ఫామ్-6ను బహిర్గతం చేయాలని ఈసీకి డిమాండ్
- -అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం ఇవ్వాలన్న అనురాగ్ ధండా
- -సెప్టెంబర్ 1--7 దరఖాస్తుల్లో చద్దా పేరు లేదని వెల్లడి
- -ఏప్రిల్ 24న బీజేపీలో చేరిన రాఘవ్ చద్దా




న్యూఢిల్లీ:
రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా మరోసారి ఆమ్ ఆద్మీ పార్టీ పై మండిపడ్డారు. 'సర్' వివాదంపై స్పందించిన ఆయన తన మాజీ ప్రేయసిలా ఆ పార్టీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. ఢిల్లీ ఓటర్ల జాబితాలో తన పేరును ఎలా చేర్చారు? అని ఆప్ ప్రశ్నించడంపై ఆగ్రహానికి గురైన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చత్తీస్‌గఢ్‌లో మాట్లాడిన ఎంపీ తాను ఆ పార్టీని వదిలేసినా.. సిగ్గులేకుండా తన వెంటపడుతోందని కౌంటర్ ఇచ్చారు.ఆమ్ ఆద్మీ పార్టీ సర్ విషయంలో పదేపదే తన పేరును ప్రస్తావించడంపై ఎంపీ రాఘవ్ చద్దా భగ్గుమన్నారు. ఆ పార్టీ తన గురించి కలలు కంటోందని, తాను పార్టీ నుంచి వెళ్లిపోయినా సరే ఇంకా తన పేరునే తలుస్తోందని ఆయన ధ్వజమెత్తారు. 'నా గురించి ఆప్ కలలు కంటోంది. నేను వారి కలలో దెయ్యంలా కనిపిస్తున్నా. అందుకే పదేపదే రాఘవ్ చద్దా.. రాఘవ్ చద్దా అని పగలు రాత్రి కలువరిస్తోంది. చెప్పాలంటే.. నా మాజీ ప్రేయసిలా ఆ పార్టీ వ్యవహరిస్తోంది. ప్రియుడు తనదారి తాను చూసుకున్నా సరే వదలడం లేదు. ఆప్ నేతలు ఏదో రోజు నా కోసం తమ నరాలు కోసుకుంటారని అనిపిస్తోంది. ఈ విషయం గురించి నేను ఆందోళన చెందుతున్నా ' అని ఆప్ పార్టీ నేతలకు చద్దా చురకలు అంటించాడు.ఢిల్లీ ఓటర్ల జాబితాలో రాఘవ్ చద్దా పేరును చేర్చడంపై ఆప్ మండిపడుతోంది. ఓటర్ల లిస్టులో చద్దా పేరు ఎలా ఉంది? అని ఎన్నికల సంఘాన్ని ఆప్ నేతలు ప్రశ్నించారు. ఎంపీ దరాఖాస్తు చేసిన ఫామ్ 6ను బహిర్గతం చేయాలని, అభ్యంతరాలు తెలిపేందుకు తమకు అవకాశం ఇవ్వాలని ఆప్ జాతీయ మీడియా ఇన్‌ఛార్జ్ అనురాగ్ ధండా ఈసీని కోరారు.రాజిందర్ నగర్ నియోజకవర్గంలో సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకూ అందిన ఫామ్ 6 దరఖాస్తుల్లో చద్దా పేరు లేదని ఆయన ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ఒకవేళ ఇదే ఫామ్ కింద ఎంపీ పేరు నమోదు చేసినట్టైతే.. ఎప్పుడు చేశారు? అనేది తమకు స్పష్టత ఇవ్వాలి'అని అనురాగ్ ధండా డిమాండ్ చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 24వ తేదీన రాఘవ్ చద్దా బీజేపీలో చేరిన విషయం తెలిసిందే.

# బ్రిక్స్ సదస్సుకు సర్వం సిద్ధం

**రేపట్నుంచి రెండ్రోజుల పాటు శిఖరాగ్ర సదస్సు**
**చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ సహా గ్లోబల్ సౌత్ నేతల హాజరు**
**ఏడేళ్ల తరువాత జిన్‌పింగ్ ఇండియాకు రావడం ఇదే తొలిసారి**
**ప్రధాని మోడీతో జిన్‌పింగ్ ముఖాముఖి చర్చించే అవకాశం**




న్యూఢిల్లీ:
ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో వ్యూహాత్మక సమతుల్యతను సాధించే ప్రయత్నంలో భాగంగా శనివారం నుంచి రెండ్రోజుల పాటు (12, 13 తేదీల్లో) న్యూఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ దేశాల 18వ శిఖర సమ్మేళనం2026 సదస్సును భారత్ కీలక వేదికగా ఉపయోగించుకోనుంది. ఆర్థిక వృద్ధికి బ్రిక్స్ ను పరిపూరక శక్తిగా నిలబెట్టడం, గ్లోబల్ సౌత్ దేశాల ప్రధాన అభివృద్ధి ప్రాధాన్యతల్లో ముఖ్యమైన ఆహారం, ఇంధన, సరఫరా గొలుసుల భద్రతకు రక్షణ కల్పించడంపై భారత్ దృష్టి సారిస్తోంది. సదస్సుకు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హాజరవుతున్నట్లు ధృవీకరించింది. 7సంవత్సరాల తర్వాత జిన్‌పింగ్ భారత్ కు వస్తున్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, రష్యా తరువాత 13లో అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రామాఫోసా, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రభోవో సుబియాంటో సహా పలువురు కీలక నేతలు ఈ సదస్సుకు హాజరుకానున్నారు.

బ్రిక్స్ థీమ్ ఇదే..
భారత్ అధ్యక్షతన బ్రిక్స్ కు 'స్థితిస్థాపకత, ఆవిష్కరణలు, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం' అనే థీమ్‌ను నిర్ణయించారు. 'మానవత్వమే ప్రధానం' అనే స్ఫూర్తిని ఈ థీమ్ ప్రతిబింబిస్తోంది. సదస్సుకు రెండో రోజులు మిగిలి ఉండటంతో బ్రిక్స్ దేశాలు సంయుక్త ప్రకటనపై ఏకాభిప్రాయానికి వచ్చాయా అనేది ఇంకా స్పష్టంగా తెలియడం లేదు. పశ్చిమాసియా సంక్షోభంపై ఇరాన్, యుఏఈ మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. అయితే బ్రిక్స్ నిర్ణయాలు ఏకాభిప్రాయం ఆధారంగా తీసుకుంటుంది. స్థితిస్థాపకత అంశం కింద ఆరోగ్యం, వ్యవసాయం, ఆహారం, ఇంధనం, విపత్తుల ముప్పు తగ్గింపు, సరఫరా గొలుసు వంటి రంగాల్లో సామూహిక సహకారాన్ని బలోపేతం చేయడంలో భారత్ దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, అనుసంధానం, అత్యధునిక సాంకేతిక పరిజ్ఞానం రంగాల్లో సహకారాన్ని పెంచడం కూడా సదస్సు ఎజెండాలో కీలకంగా ఉంటుందని తెలిపారు. ఉమ్మడి ప్రాధాన్యతలపై బ్రిక్స్ దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడం, పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన ప్రపంచ, ప్రాంతీయ అంశాలపై అభిప్రాయాలు పంచుకోవడం కూడా నేతల చర్చల్లో ఉంటుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఇఏ) తెలిపింది. తొలుత బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలతో ఏర్పడిన బ్రిక్స్ ఇప్పుడు ప్రపంచంలోని 11 ప్రధాన వర్తమాన ఆర్థిక వ్యవస్థలను ఒకచోట చేర్చి ప్రస్తుతం ప్రభావవంతమైన కూటమిగా ఎదిగింది. ప్రపంచ జనాభాలో సుమారు 49.5 శాతం, ప్రపంచ జీడీపీలో దాదాపు 40 శాతం, ప్రపంచ వాణిజ్యంలో సుమారు 26 శాతం బ్రిక్స్ దేశాల వాటా ఉంది. బ్రిక్స్ వ్యవస్థాపక దేశమైన భారత్ గతంలో 2012, 2016, 2021లో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టింది. 2026 జనవరి 1న నాలుగోసారి బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించింది.

# కేంద్రం నిధులు రెండేండ్లుగా బంద్

(మొదటి తరువాయి)

పంచాయతీలకు ప్రతినెలా రూ.54 కోట్ల మేర నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్టు తెలియజేశారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పంచాయతీ భవనాల నిర్మాణం చేస్తున్నట్టు ప్రకటించారు. గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూర్చుకునే అధికారం ఇచ్చినట్టు స్పష్టం చేశారు. కేంద, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పాటు పంచాయతీల సొంత ఆదాయం సమీప జాతీయ్య బ్యాంకు, సహకార బ్యాంకు, పోస్టాఫీసులో జమ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టి పంచాయతీరాజ్ శాఖ చట్ట సవరణ బిల్లుపై గురువారం అసెంబ్లీతో పాటు మండలిలోనూ చర్చ జరిగింది. చర్చ అనంతరం ఉభయ సభయల్లోనూ బిల్లు ఆమోదం పొందింది. దీంతో నిధుల వినియోగంలో పంచాయతీ లకు స్వేచ్ఛ లభించినట్టయింది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన అసెంబ్లీలో బిల్లుపై చర్చలో పలువురు శాసనసభ్యులు పాల్గొన్నారు.మంత్రి సీతక్క చర్చ ముగింపు అనంతరం మాట్లాడుతూ పంచాయతీలకు సంబంధించిన నిధులను ట్రెజరీల్లో ఉంచటం మూలంగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ప్రభుత్వాల నిధులు వినియోగించడంలో అనేక నిబంధనలు అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని చెప్పారు. సర్పంచులు కష్టాలు పడుతున్నారని వివరించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 సవరణకు అసెంబ్లీలో ప్రతిపాదించినట్టు వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లెలు, పట్టణాలకు మధ్య వివక్ష చూపిందని విమర్శించారు. పట్టణాల విషయంలో నిధులు బ్యాంకుల్లో వేయడానికి సవరణ చేసిందనీ, గ్రామీణ ప్రాంతాలకు ఆ స్వేచ్ఛను ఇవ్వలేదని చెప్పారు. సర్పంచుల విజ్ఞప్తి మేరకు చట్టసవరణ చేస్తున్నట్టు వివరించారు. స్థానిక అధికారుల పర్యవేక్షణ మేరకు నిధులను వినియోగించుకోవచ్చని వివరించారు. ఎలాంటి దుర్వినియోగానికి అవకాశం లేదని అన్నారు. ఈ నిధులను ప్రభుత్వ జాతీయ బ్యాంకులు, సహకార బ్యాంకులు, పోస్టాఫీసుల్లో జమ చేయడానికి ఈ బిల్లు అవకాశం కల్పిస్తుందని చెప్పారు. ప్రయివేటు బ్యాంకుల్లో జయచేయడానికి వీలులేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని చెప్పారు. ఎంపీడీవో ఆఫీసుల నిర్మాణానికి సైతం నిధులు ఇస్తున్నట్టు చెప్పారు. గ్రామాల్లో రోడ్లు వేయడానికి అటవీ అనుమతుల పేర సమస్యలు వస్తున్నాయని చెప్పారు. త్వరలోనే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. గ్రామసభల్లో తీర్మానం చేసుకుని అందుబాటులో ఉన్న ఉన్న నిధులను స్వేచ్ఛగా ఉపయోగించుకునే అధికారం ఈ బిల్లు పంచాయతీలకు వస్తుందన్నారు. సభ్యులు భూపతిరెడ్డి, పాల్వాయి హరీష్, విజయ రమణారావు, మాజిద్ హుస్సేన్, పాయల్ శంకర్, గంద్ర సత్యనారాయణ, చిక్కుడు వంశీకృష్ణ, వీర్లపల్లి శంకర్, రామ్మోహన్‌రెడ్డి బిల్లుపై చర్చలో పాల్గొన్నారు. పంచాయతీల అభివృద్ధిలో నిధుల ఫ్రీజింగ్ ఆటంకంగా ఉందని చెప్పారు. ఏడాదిలో దాదాపు 11 నెలలకుపైగా ఫ్రీజింగ్ ఉంటే స్థానిక సంస్థలు ఎలా స్వయం సమృద్ధిని సాధిస్తాయని ప్రశ్నించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, వనరులు పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన వందరోజుల ప్రణాళిక గ్రామాల్లో సమర్థవంతంగా అమలైందని చెప్పారు. ఈ విషయంలో వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్ శాఖులు చురుగ్గా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

vaartha sandhya
వార్త సంధ్య
vaarthasadhya@gmail.com epaper.vaarthasadhya.com

# సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ గా జిట్టా రమ్యకృష్ణ

### -అభినందించిన బండి రమేష్




**వార్తా సంధ్య కూకట్ పల్లి :** రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమాదుర్గ భవన్‌లో గురువారం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్‌ను ఆమె మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.
అనంతరం జిట్టా రమ్యకృష్ణను బండి రమేష్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన రమ్యకృష్ణ సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. పార్టీలో ఆమె చేస్తున్న సేవలను, యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ఆమె అందిస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.
ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు జిట్టా సునీల్ కుమార్ యాదవ్, బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ సభ్యులు అస్లాం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుశీల్ యాదవ్, కూకట్ పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు బుజ్జి, యశ్వంత్, భాను, సంతు, యోగి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జనసభ వివిధ బీసీ సంఘాల ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ప్రెస్‌మీట్ నిర్వహించారు






**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 10.** : సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బీసీ జనసభ అధ్యక్షులు డి. రాజారామ్ యాదవ్, వైహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ కార్యదర్శి లోడంగి గోవర్ధన్ యాదవ్ తదితరులు పాల్గొని పలు ముఖ్యమైన అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు కెసిఆర్ ఇంటి ముందు కెసిఆర్ చావు డబ్బులు కొట్టడం మంచి సంస్కృతి కాదని రాజారాం యాదవ్ వందేళ్లు చల్లగా ఉండాలని కోరుతూ ఈ నెల 13వ తేదీన మల్లన్న సన్నిధిలో పూజలు నిర్వహిస్తామని రాజారాం చెప్పారు డి. రాజారామ్ యాదవ్ అధ్యక్షులు, బీసీ జనసభ మాట్లాడుతూ ఈ కార్యక్రమన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు పూర్తి వివరాల కోసం ఈ ఫోన్ 91 97051 31472 సంప్రదించాలని ఆయన కోరారు

## వైభవంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 10.** : సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వదేశం స్వధర్మం స్వసంస్కృతి పరిరక్షణ దిశగా ప్రయాణం భారతీయ సంస్కృతి వైభవాన్ని నిర్ధారణ అందించాలని కోరారు హార్దిక స్వలం బాన స్వదేశీ స్ఫూర్తి హిందూ పండుగలు సంపద సృష్టించి ప్రజలకు ఉపాధి కల్పించాలని ఆయన కోరారు దేవాలయాలు కేంద్రంగా పండుగల కేంద్రంగా స్వచ్ఛబడుతున్న సంపద దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉంటుందని ఆయన చెప్పారు భాగ్యనగరంలో జరిగే గణేష్ ఉత్సవాల్లో 500 కోట్ల రూపాయల సంపద సృష్టి పడుతుందని రెండు లక్షల మందికి ప్రత్యక్షంగా రెండు లక్షల మందికి పరోక్షంగా ఉపాధి కలిగిస్తుందని లక్షలాదిమంది కులవృత్తులు మరియు చిన్న చిరు వ్యాపారు జీవనం హిందువుగా పండగలే ప్రధాన కారణమని ఆయన తెలిపారు ఉత్సవాలకు భగ్నం చేయడానికి కుట్రలు కుతంత్రాలు తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాఘవరెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు ప్రస్తుతం పొల్యూషన్ పేరుతో సాగుతున్న విచిత్ర ప్రచారాన్ని ఖండించాలని వాస్తవాలు భాగ్యనగర్ లో జరిగే సామూహిక గణేష్ నిమజ్జనం ద్వారా ఎలాంటి కాలుష్యం జరగడం లేదని రిపోర్టు స్పష్టం చేస్తుందని ఆధారంగానే అందరు తెలుసుకోవాలని ఆయన కోరారు భాగ్యనగరం ఉత్సవాల్లో ఒక మహా యజ్ఞంలో భావించి భాగస్వాములు కావాలని ఆయన కోరారు ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని వీక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఉత్సవాల బ్రాహ్మణ నేపథ్యంలో దేశ చరిత్ర ఉత్సవాల భాగస్వామ్యంపై నీటి తరాలు తరానికి అవగాహన కల్పించి ముందు సాగాలని ఆయన కోరారు

## నెహ్రూ నాయక్‌ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించాలి

### ఆలిండియా లంబాడ సామాజిక వర్గం జేఏసీ చైర్మన్ నాయకుడు రవీందర్ నాయక్ డిమాండ్




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 10.** : సోమాజిగూడ ప్రెస్ మీట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెహ్రు నాయక్ ను ఎమ్మెల్సీగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గిరిజన బహుజన పేద వర్గాల ఆశయాలను కట్టుబడి ఉన్న నాయకత్వాన్ని ప్రోత్సహించాలని ఆయన కోరారు నాయక్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా తిక్కది ఇవ్వాలని గిరిజన గుండె చప్పుడు నాయకులకు మా మద్దతు ఉంటుందని ఆయన చెప్పారు కాంగ్రెస్ అధిష్టానం గిరిజన సంఘాల విజ్ఞప్తి సామాజిక తీసుకొని లంబాడ వర్గానికి కాంగ్రెస్ సీఎం నాయకుడైన మాలోత్ నేరు నాయకులు ఎమ్మెల్సీగా వెంటనే ప్రకటించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో మాలోత్ సురేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి డి సురేష్, ముదిరాజ్ వర్గానికి చెందిన పిట్ల సురేష్, ఈ ప్రవీణ్ తదితరులు మాలోత్ నెహ్రూ నాయక్ కులాల మద్దతు ప్రకటించారు

## చాకలి ఐలమ్మ ఒక వ్యక్తి పేరు కాదు--ఒక పోరాట స్ఫూర్తి

### పెద్దపెల్లి జిల్లా రజక సంఘం సమన్వయ కర్త నాగెల్లి



**రామగిరి,(వార్త సంధ్య) సెప్టెంబర్ 10.** : రామగిరి మండల రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ కు 41వ వర్ధంతి ఘన నివాళులర్పించిన సందర్భంగా పెద్దపెల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పోరాట చరిత్రలో వీరనారి చాకలి ఐలమ్మ ది ఒక స్ఫూర్తిదాయకమైన స్థానం.చిట్యాల ఐలమ్మగా జన్మించిన ఆమె,అప్పటి సామాజిక,ఆర్థిక అసమానతలను, భూస్వాముల దోపిడీని,వెట్టి చాకిరీ వంటి దురాచారాలను ధైర్యంగా ఎదిరించారు. ఆమె కిష్టాపురం ప్రాంతంలో జన్మించి, పాలకుర్తిలో జీవించారు.తన కుటుంబ జీవనాధారం కోసం వ్యవసాయం చేపట్టి భూమిని సాగు చేస్తున్న సమయంలో, విస్నూరు దేశ్‌ముఖ్ రాంచంద్రారెడ్డి ఆధిపత్యానికి ఆమె ఎదురొడ్డి నిలిచారు. తన భూమి,తన పంటపై తనకే హక్కు ఉందని స్పష్టంగా ప్రకటించి,దోపిడీకి లొంగకుండా పోరాడారు.ఈ ధైర్యమైన పోరాటం తెలంగాణలోని రైతులు,పేదలు, అణగారిన వర్గాల్లో పోరాట స్ఫూర్తిని నింపింది.ఐలమ్మ ఆంధ్ర మహాసభతో పాటు కమ్యూనిస్టు ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొని,నిజాం పాలనకు మరియు భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచారు.ఆమె పోరాటం కేవలం భూమి కోసం మాత్రమే కాకుండా సామాజిక న్యాయం,ఆత్మగౌరవం,సమానత్వం కోసం జరిగిన పోరాటానికి ప్రతీకగా నిలిచింది. 1985 సెప్టెంబర్ 10న ఆమె మరణించారు. నేడు కూడా ఆమె ధైర్యం,ఆత్మగౌరవం, ప్రజల హక్కుల కోసం చేసిన పోరాటం తెలంగాణ సమాజానికి స్ఫూర్తినిస్తోంది. చాకలి ఐలమ్మ జీవితం మనకు ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుంది --- అన్యాయం ఎదురైనప్పుడు భయపడకుండా,హక్కుల కోసం ఐక్యంగా నిలబడాలి; సమాజంలో సమానత్వం,ఆత్మగౌరవం,సామాజిక న్యాయం కోసం కృషి చేయాలి.వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా వారి త్యాగాలకు,పోరాట స్ఫూర్తికి ఘన నివాళులు అర్పిద్దాం.ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మదసి శ్రీనివాస్,రజక సంఘం విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బండి రంజిత్ కుమార్ మండల అధ్యక్షుడు ధర్మల రాజయ్య,సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు పొన్నం సమ్మయ్య,ప్రధాన కార్యదర్శి బండి మొండయ్య,వార్డు సభ్యులు పొన్నం మణి,చెలికట్ల మల్లేష్, కోదూరుపాక భీమయ్య,ఉల్లగుల రాజయ్య, కొల్లూరి రాములు,బండి అంకుల్,ఎదుల్ల సదయ్య, సి హెచ్.ఐలయ్య,జంగపల్లి లింగయ్య,మాదాసి రాజయ్య,ధర్మముల భూమయ్య,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇసంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లకి లో శ్రీ కృష్ణ పరమాత్మ ఊరు ఎరిగింపు



**(వార్త సంధ్య) సెప్టెంబర్ 10. :ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా** వెలికిచర్ల గ్రామంలో త్రిమత ఏకైక గురువు, ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి, ఇందూ జ్ఞాన ధర్మ ప్రదాత ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య పాదపద్మములకు శతకోటి వందనములు మద్దిగట్ల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు 6వరోజు భూత్పూర్ మండలం,
వెలికిచర్ల గ్రామంలో,దేవాది దేవుడైన శ్రీకృష్ణ భగవాన్ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు, మరియు మద్దిగట్ల కమిటీ, సభ్యులు ఉత్సవ నిర్వాహకులు శంకర్, రామస్వామి, యాదేశ్, మల్లేష్, రాఘవేందర్, రమేష్, చింటు, రాజు బాలరాజు పాల్గొనడం జరిగింది.

## పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



**మంథని, (వార్త సంధ్య) సెప్టెంబర్ 10.** : మంథని పట్టణంలో ప్రభుత్వ భూమిని గుర్తించి క్రైస్తవ కమ్యూనిటీ భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరుతూ మంథని డివిజన్ పాస్టర్ అసోసియేషన్ పక్షాన గురువారం తహసిల్దార్ అరిపోద్దిన్ కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని పట్టణంలో క్రైస్తవ కమ్యూనిటి భవన నిర్మాణానికి 50 లక్షల నిధులు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. మంథని డివిజన్ పాస్టర్ అసోసియేషన్ తరపున వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు అన్నారు. కానీ క్రైస్తవ కమ్యూనిటి భవన నిర్మాణానికి అనువైన స్థలము లేకపోవడంతో భవన నిర్మాణానికి ఆలస్యం అవుతుందన్నారు. మంథని పట్టణంలో ప్రభుత్వ భూమిని పాస్టర్ అసోసియేషన్ కు మంజూరు చేసి క్రైస్తవ కమ్యూనిటీ భవన నిర్మాణానికి కృషి చేయాలని మంథని డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జనగామ శ్రీనివాస్ పాల్, ఉపాధ్యక్షులు మంథని జెకార్య, రాజన్న, జనరల్ సెక్రటరీ మంథని జాన్ వెస్లీ, ట్రెజరీ అరుణ్ కుమార్, సామ్యూల్ తదితరులు ఒక ప్రకటనలో కోరారు..

## పోషణ మాసం వేడుకలు



**(వార్త సంధ్య) సెప్టెంబర్ 10. :రాయికల్ సెప్టెంబర్ 10:** రాయికల్ పట్టణములోని 12వ వార్డులో నాలుగవ అంగన్వాడీ సెంటర్లో పోషణ మాసం వేడుకలు ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో 09.09.2026 నుండి 08.10.2026 రోజుల వరకు పోషణ మాసం వేడుకలో భాగంగా గర్భిణీలకు, బాలింతలు, పిల్లలకు కిశోర బాలికలకు తల్లులకు పోషణ మాసం గురించి అవగాహన చేశారు. వాళ్లు తీసుకునే ఆహారంలో పోషక విలువలతో పాటు కిచెన్ గార్డెన్ గురించి మరియు ఇంట్లో పండించే ఆకుకూరలు మునగ తోటకూర గోంగూర పాలకూర కరివేపాకు వీటితోపాటు కూరగాయలు పాలు గుడ్లు చిరుధాన్యాలు పప్పు దినుసులు తీసుకోవాలని మరియు గర్భిణి బాలింతలకు రక్తహీనత గురించి అవగాహన మరియు పల్లి పట్టీలు బీట్రూట్ క్యారెట్ మొదలైనవి తీసుకోవాలని అన్నారు మరియు పరిశుభ్రత హ్యాండ్ వాష్ గురించి గర్భిణీలకు హాస్పటల్ గురించి,బాలింతలకు తల్లులకు బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు పట్టించాలని, పిల్లలకు సరైన సమయంలో అన్ని టీకాలు ఇప్పించాల నీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరిత, అంగన్వాడి టీచర్లు రాధిక, వనిత, రజిత, పద్మ, ఉమాదేవి, రమాదేవి, ఆశాలు మరియు గర్భిణీలు బాలింతలు పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల హక్కుల కోసం పోరాడిన ఘనత చాకలి ఐలమ్మది

### కిల్ల మైసమ్మ దేవాలయం డైరెక్టర్ పగడాల శ్రీశైలం.




**(వార్త సంధ్య) సెప్టెంబర్ 10.** : సెప్టెంబర్ 10; హైదరాబాద్ తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను గురువారం ఆర్కె పురంలో కిల్ల మైసమ్మ దేవాలయం డైరెక్టర్ పగడాల శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు చిరస్మరణీయమన్నారు.చాకలి ఐలమ్మ పోరాట చరిత్రను యువత తెలుసుకొని,ఆమె స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ధైర్యంగా నిలబడి,భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ మహిళా శక్తికి,ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు.రైతుల హక్కుల కోసం

# సంపాదకీయం

## ప్రైవేటీకరణకే మొగ్గు?





ఇస్రో అంటే నేటి ప్రపంచంలో తెలియని వారుండరు. ఇస్రో అంతరిక్షయానంలో కీలక అడుగులు వేస్తూ భారతదేశ అమ్ములపొదిలో తనదైన స్థానంతో ముందుకు దూసుకుపోతోంది. ఇప్పటికే ఎన్నో పరిశోధనలతో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని దక్కించుకుంది. అలంటి ఇస్రో నేడు ప్రైవేటుపరం కాబోతోందని పుకార్లు చికార్లై చెక్కర్లు కొడుతోంది. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రైవేటీకరణ అడ్డూఅదుపు అనేది లేకుండా సాగిపోతున్నది. అనేక ప్రభుత్వరంగ కంపెనీలను ఒక్కొక్కటిగా అస్మదీయులైన కార్పొరేట్లకు కట్టబెడుతుండటం తెలిసిందే. ముఖ్యంగా రేవులు, విమానాశ్రయాల ప్రైవేటీకరణ ఈ ధోరణికి అద్దం పడుతున్నది. తాజాగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)ను ప్రైవేట్ బాట పట్టిస్తున్నారనే వివాదం ముసురుకుంటున్నది. ప్రభుత్వం ఇస్రోను ప్రైవేటీకరించడం లేదని అంటున్నప్పటికీ, జరుగుతున్న పరిణామాలు మరోరకం సంకేతాలు వెలువరిస్తున్నాయి. రాకెట్ల తయారీ, ఉపగ్రహాల నిర్మాణం, లాంచ్ సేవలు వంటి కీలక రంగాలను క్రమంగా ప్రైవేట్ కంపెనీలకు అప్పగించే యత్నాలు జరుగుతున్న మాట వాస్తవం. ఒకప్పుడు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అంతరిక్ష రంగంలో కార్పొరేట్ పెట్టుబడులకు ద్వారాలు తెరుచుకుంటున్నాయిజరుగుతున్న పరిమాణాలపై ఇస్రో సిబ్బందిలో అసమ్మతి రాజుకుంటున్నది. తమ ప్రాముఖ్యం తగ్గిపోతుందని శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. అనుభవజ్ఞులైన శాస్త్రవేత్త లు ప్రైవేట్ రంగానికి వెళ్లిపోతున్నారనే వార్తలు కూడా జోరుగా వినవస్తున్నాయి. అందుకు ఉద్యోగులు ఎంచుకుంటున్న స్వచ్ఛంద ఉద్యోగ విరమణపై సంస్థ ఆంక్షలు విధించాల్సి రావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నది. ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించడం తప్పు కాదు. ప్రపంచవ్యాప్తంగా అంతరిక్ష రంగంలో ప్రభుత్వప్రైవేట్ భాగస్వామ్యం పెరుగుతున్నది. కానీ అక్కడ ప్రభుత్వ సంస్థలు తమ కేంద్రీయ పాత్రను కోల్పోవడం లేదు. ఉదాహరణకు, అమెరికాలో నాసా ప్రైవేట్ కంపెనీలతో పనిచేస్తున్నప్పటికీ, దిశానిర్దేశం, నియంత్రణ, పరిశోధనలో కీలక స్థానాన్ని నిలుపుకొంటున్నది. కానీ భారతదేశంలో మాత్రం పరిస్థితి భిన్నంగా మారుతున్నదనే వాదన వినిపిస్తున్నది. ఇస్రోను బలహీనపరుస్తూ, కార్పొరేట్ సంస్థలను ముందుకు తెస్తున్నారనే విమర్శలు జోరందుకుంటున్నాయి. ఇస్రోలో ప్రైవేటీకరణ దిశగా జరుగుతున్న చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఉద్యోగ సంఘాలు కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా అల్టిమేటమ్ ఇచ్చాయి. ఇస్రో స్వరూప, స్వభావాలను దెబ్బతీసే విధంగా కీలక కార్యకలాపాలను ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేస్తే తాము మౌనంగా ఉండబోమని తాఖీదు జారీ చేశాయి. పరిశోధన స్వాతంత్ర్యం, ఉద్యోగ భద్రత, సంస్థ భవిష్యత్తుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ప్రభుత్వం తక్షణమే తన విధానాలపై పునరాలోచన జరుపాలని కోరుతున్నాయి. లేకపోతే ఆందోళనలకు దిగడమే కాకుండా, దేశవ్యాప్తంగా శాస్త్రవేత్తల స్థాయిలో నిరసనలు ఉధృతం చేసే అవకాశమున్నదని తెలిపాయి. ఇది కేవలం ఉద్యోగుల అసంతృప్తి కాదు, ఇస్రో భవిష్యత్తుపై పెరుగుతున్న ఆందోళనకు ప్రతిబింబం. ఇన్-స్పేస్, ఎన్ఎస్ఐఎల్ వంటి కొత్త సంస్థలు కూడా ఈ చర్చలోకి వస్తున్నాయి. ఆదానీ, అంబానీ వంటి దేశంలోని అగ్ర కార్పొరేట్ సమూహాలు అంతరిక్ష రంగంలోకి అడుగుపెట్టడం మరో కీలక చర్చకు దారితీస్తున్నది. ప్రభుత్వ విధానాల మార్పులతో స్పేస్ రంగం ప్రైవేట్ పెట్టుబడులకు ద్వారాలు తెరుచుకోవడంతో, ఈ భారీ కంపెనీలు రాకెట్ తయారీ, ఉపగ్రహ సేవలు, స్పేస్ టెక్నాలజీ వ్యాపారాల్లో అవకాశాలను అన్వేషిస్తున్నాయి. ఒకవైపు ఇది పెట్టుబడులు, సాంకేతిక అభివృద్ధికి దోహదపడుతుందనే వాదన ఉన్నప్పటికీ, మరోవైపు ఇస్రో వంటి ప్రభుత్వరంగ సంస్థల సామర్థ్యాన్ని ఉపయోగించుకొని కార్పొరేట్లు అదే రంగంపై ఆధిపత్యం చెలాయించడానికి ప్రయత్నిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ విధానాల్లో పారదర్శకత లేకపోవడం, స్పష్టమైన హద్దులు లేకపోవడం వల్ల సందేహాలు మరింత బలపడుతున్నాయి. ప్రైవేట్‌రంగ భాగస్వామ్యంతో అంతరిక్ష రంగం విస్తరిస్తుందని, పెట్టుబడులు వస్తాయని తద్వారా ఉద్యోగాలు పెరుగుతాయనేది ప్రభుత్వ వాదన. ఇది కొంతవరకు నిజమే కావచ్చు. ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించాల్సిందే. అయితే అందుకు ఇస్రోను బలిపెట్టకుండా చూడాలి. పరిశోధన, ఆవిష్కరణ, వ్యూహాత్మక నియంత్రణ.. ఇవన్నీ ఇస్రో చేతుల్లోనే ఉండాలి. కార్పొరేట్ సంస్థలు సహాయక భాగస్వాములుగా మాత్రమే ఉండాలి. ఏదేమైనా ఇస్రోను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఒకవేళ ప్రైవేటు దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తే అలాంటి ఆలోచనలు విరమించుకోవాలి. ప్రైవేటు దిశగా ప్రయత్నాలు చేస్తే దేశ అడ్డుకొని ప్రైవేటు పరంగా కాకుండా చూడాల్సిన బాధ్యత దేశ్ ప్రజలపై ఎంతైనా ఉంది.

# ‘జిడిపి వృద్ధి’ అందరికీ అందుతుందా?




దేశంలో స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 7.8 శాతంగా నమోదు కావడం హర్షదాయకం. ఈ ఆర్థిక విస్తరణ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం వృద్ధి రేటును, అలాగే చాలా మంది విశ్లేషకుల అంచనాలను మించిపోయింది. భౌగోళిక, రాజకీయ, ఉద్రిక్తతలు, ఇంధన ధరల్లో హెచ్చుతగ్గులు, ప్రపంచ వాణిజ్యంలో అనిశ్చితి నెలకొన్నప్పటికీ ఈ వృద్ధిని సాధించడం చెప్పుకోవలసిన పరిణామం. అయితే ఈ జిడిపి వృద్ధిపై కొందరు సందేహాలు వ్యక్తం చేస్తుండగా, మరి కొందరు ఏ విధంగా అభివృద్ధి సాధించామో ప్రభుత్వం పారదర్శకంగా వివరాలు తెలియ జేయడం లేదని వాదిస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధి కేవలం 2.6 శాతం మాత్రమే అని మాజీ ఆర్థిక కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ చేసిన వ్యాఖ్య ప్రస్తుతం పెద్ద చర్చకు దారితీసింది. ఆయన వాదనను ప్రభుత్వం తిప్పిగొట్టి జిడిపి 7.8% సాధించగలిగామని స్పష్టం చేస్తోంది. ఈ రెండు వాదనల మధ్య వ్యత్యాసం ఎక్కువగా కనిపిస్తోంది. ఒక వృద్ధి రేటు మరొక దానికంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువగా ఉంది. ఈ చర్చ గణాంకాలపై జరిగే వాదోపవాదంగా ఉండకూడదు. ఈ వృద్ధి ప్రజల జీవితాలపై ఎలాంటి ప్రభావం చూపుతోందనే విశ్లేషణపై చర్చ ముందుకు సాగడం అవసరం. జిడిపి అనేది ఒక దేశంలో ఉత్పత్తి అయిన వస్తువులు, సేవల మొత్తం విలువను గణిస్తుంది తప్ప ఆ ఆదాయం ప్రజల మధ్య ఎలా పంపిణీ అయ్యిందీ, సాధారణ ప్రజలకు ఎంత ప్రయోజనం కలిగిందీ అన్న వివరాలను జిడిపి తెలియజేయదు. గణాంకాలు బికినీ వంటివని, అవి బయటపెట్టేవి ఎలా ఉన్నా, దాచిపెట్టినవి ఏమిటో తెలుసుకోవడం అత్యంత ముఖ్యం అని అమెరికన్ విద్యావేత్త లారెన్స్ జె. పీటర్ చేసిన వ్యాఖ్యను ఈ సందర్భంగా అన్వయించుకోవడం అవసరం. 2019లో అప్పటి మాజీ ముఖ్య ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రహ్మణియన్ తన పరిశోధన పత్రంలో భారత అభివృద్ధి రేటుపై తన అధ్యయనం వెల్లడించారు. 2011 తరువాత భారత దేశ ఆర్థిక వృద్ధి రేటును ప్రతి సంవత్సరం సుమారు 2.5 శాతం పాయింట్లు ఎక్కువగా చూపించారని వెల్లడించారు. ప్రభుత్వం ప్రకటించిన గణాంకాల ప్రకారం 2011 నుంచి 2016 మధ్య భారత దేశ సగటు జిడిపి వృద్ధి రేట్లు 6.9 శాతంగా ఉంది. కానీ వాస్తవ వృద్ధి రేటు 3.5 శాతం నుంచి 5.3 శాతం మధ్య మాత్రమే ఉండి ఉండవచ్చని అరవింద్ సుబ్రహ్మణియన్ వెల్లడించారు. దీన్ని బట్టి ప్రభుత్వం ప్రకటించిన జిడిపి కంటే దేశం నిజమైన జిడిపి తక్కువగా ఉండిఉండవచ్చని, ఐదు సంవత్సరాలను కలిపి చూసినప్పుడు జిడిపి స్థాయిని సుమారు 9% నుంచి 21 శాతం వరకు ఎక్కువగా అంచనా వేసి ఉండవచ్చని ఆయన చెప్పారు. ఈ పరిశోధన పత్రాన్ని హార్వర్డ్ యూనివర్శిటీ లోని సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ప్రచురించింది. 20112016 మధ్య భారతదేశ ఆర్థిక వృద్ధిని అధికారిక గణాంకాలు వాస్తవం కంటే ఎక్కువగా చూపించాయని అరవింద్ వెల్లడించారు. ఈ వాదనలను ప్రభుత్వం కొట్టిపారేసింది. ప్రభుత్వం నియమించిన ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీలకంత మిశ్రా ‘ఇవన్నీ తప్పుడు వాదనలని, సరిగ్గా చదువుకోకుండా చేసినవి’ అని ఖండించారు. ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యుడు గౌరవ్ వల్లభ్ జిడిపి వృద్ధి రేటుపై తన అభ్యంతరాన్ని సంయమనంతో వ్యక్తం చేసినప్పటికీ, ప్రభుత్వ వైఖరినే గట్టిగా సమర్థించారు. ‘జిడిపి లెక్కలు వేసినప్పుడు ఒక ఆధార సంవత్సరాన్ని (బేసిక్ ఇయర్) తీసుకుంటారు. ఆ ఆధార సంవత్సరాన్ని మార్చినప్పుడు జిడిపి అంచనాలు కూడా మారవచ్చు. ఆ మార్పు ధరలు పెరగడం, లేదా తగ్గడం వల్ల మాత్రమే కాదు. ఆర్థిక వ్యవస్థను కొలిచే విధానం, ఉత్పత్తి, ఇతర గణాంకాల్లో మార్పుల వల్ల కూడా జిడిపి అంచనాలు మారవచ్చు’ అని గౌరవ్ వల్లభ్ చెబుతున్నారు. జిడిపి వృద్ధి రేటు వివరాల విషయంలో పారదర్శకత, విశ్వసనీయతకు సంబంధించిన పెద్ద లోపాలు ఉన్నాయి. అంతేకాకుండా ఉద్యోగాలు లేకుండా ఆర్థిక వృద్ధి జరుగుతున్న సమస్య కూడా కనిపిస్తోంది. అంటే అసలు ఉద్యోగాల సృష్టి జరగలేదని కాదు, కానీ సృష్టించబడుతున్న ఉద్యోగాల పరిమాణం, నాణ్యత ఆందోళనకరంగా ఉన్నాయి. పెద్ద జిడిపి సంఖ్య ఆర్థిక వేత్తలను ఆకట్టుకోవచ్చు. కానీ పనిచేయగల వయస్సున్న యువత జనాభా పెరుగుతోంది వీరికి తగినంత, ఉత్పాదకమైన, ఉద్యోగ అవకాశాలు కల్పించేలా జిడిపి వృద్ధి రేటు మారకపోతే సాధారణ ప్రజలకు ఆ జిడిపి వృద్ధి పెద్దగా ఉపయోగపడదు. జిడిపి వృద్ధి రేటు పెరుగుతోందని గొప్పగా చెప్పుకుంటే సరిపోదు. ఆర్థిక వ్యవస్థ ఎంత పెరిగినా ప్రజలకు మంచి ఉద్యోగాలు, స్థిరమైన ఉపాధి అవకాశాలు, తగిన ఆదాయం కల్పించే మార్గాలు లభించకపోతే ఆ జిడిపి వృద్ధి సాధారణ ప్రజల్లో పెద్దగా మార్పు తీసుకురాదు. దేశంలో ప్రతి సంవత్సరం లక్షలాది మంది యువత ఉద్యోగాల్లో ప్రవేశించడానికి సిద్ధమవుతున్నారు. వారిలో చాలా మందికి స్థిరమైన, తగినంత వేతనం లభించే ఉద్యోగాలు దొరకడం లేదు. అందువల్ల 7.8 శాతం జిడిపి వృద్ధిపై జరుగుతున్న చర్చ గణాంకపరమైన వివాదంగా కాకుండా ఈ వృద్ధి అన్ని రంగాలకు విస్తరించిందా? ప్రజలకు ఉత్పాదకమైన, స్థిరమైన జీవనోపాధిని కల్పించగల సామర్థం ఈ జిడిపి వృద్ధికి ఉందా? అన్న అంశాలపైనే విస్తృతంగా చర్చ జరగాలి. అప్పుడు జిడిపి వృద్ధి రేటు ఫలితాలు ప్రజలకు తెలిసే అవకాశం కలుగుతుంది. ఈ మేరకు గణాంకాలను పారదర్శకంగా అందించడంలోనే కాకుండా, వీటిని ఎలా లెక్కిస్తున్నారో స్పష్టంగా ప్రభుత్వం వివరించగలిగితే ప్రభుత్వ జిడిపి గణాంకాలపై ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడుతుంది.

# వ్యవసాయానికి డేంజర్ బెల్స్



దేశం మొత్తం మీద వర్ష పరిస్థితి ఎలావున్నా జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణంగా దేశంలో సగటున 873 మిల్లీమీటర్ల వర్షం పడాలి. కానీ సెప్టెంబర్ మొదటి వారం నాటికి సగటున చేరాల్సిన సాధారణం కంటే 13 శాతం తక్కువగా ఉంది. బాంబో ఏరియా 30 శాతం లోటు నమోదైంది. ఆగస్టులో కొంత వర్షం పుంజుకున్నా.. ఆగస్టులో మళ్లీ 16 రోజుల డ్రైస్పెల్ వచ్చింది. ద్రోణుల అల్పపీడనాల ప్రభావంతో తెలంగాణ, విదర్భ, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాలపై వర్షాపాతం ప్రభావం ఎక్కువగా ఉంది. సెప్టెంబర్ మొదటి వారం నాటికి కొన్ని జిల్లాల్లో మినహా వర్షాలు పడతాయో పడవో... వర్షాభావ పరిస్థితులు సీరియస్ డేవ్‌లప్‌మెంట్స్ లోటుతో ముగిసే పరిస్థితి కన్పిస్తోంది. వాతావరణ మార్పులా, తుఫానులా తెలీదు. ఆగస్టులో తిరోగమనాలు కూడా ఉండొచ్చంటున్నారు. ప్రమాదం ముంచుకొస్తోంది. వ్యవసాయం ఇప్పటివరకు నాట్లు వేసిన వారు కాపాడుకోలేని స్థితి. ప్రాజెక్టుల పునరుద్ధరణ సమయంలో వర్షాల్లేక వేసిననాట్లను కాపాడుకోవడానికి నీళ్లులేవు. వాగులు, వంకల్లో నీళ్లు పారడం భూగర్భ జలాలు పెరిగాయి. బోరుల్లో నీళ్లు ఉండాలి. పారేటప్పుడు నీరు రాలేదు. అప్పుడే రైతు పొలంలో పంట ఎండిపోతుంది. అటూ ఇటూగా కొన్ని ప్రాంతాల్లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ఒకవైపు వర్షం తక్కువగా పడుతోంది. మరోవైపు పడిన రాను చూస్తే ఒక ప్రాంతంలో కురుస్తోంది. కొన్ని చోట్ల భారీ వర్షాలు పడుతున్నా, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాభావం స్పష్టంగాకనిపిస్తోంది. దీంతో బోర్ల కింద సాగు చేస్తున్న పంటలు, నారుమళ్ల స్థాయిలో రైతు ఎదుర్కొంటున్న కష్టం ఎక్కువగా కనిపిస్తోంది. వర్షం తగ్గితే రెండు దఫాలుగా తోడి భూగర్భంలోకి మళ్ళించే చెరువుల్లోకి మళ్ళీ నీరు వస్తుందని ఆశిస్తారు. కుండపోత వర్షాన్ని ఆపాలు పడవు. బోర్లు ఎండిపోతే రైతు ప్రాజెక్టుల వైపు చూస్తాడు. అక్కడి నుంచి కాలవుల ద్వారా నీరు రావాలి. కాలువ చివరి ఆయకట్టులో ఉన్న రైతు పొలానికి జరగా నీరు రాదు. అప్పుడు ప్రాజెక్టుల్లో ఉన్న నీరు దేనికి ఉపయోగపడుతుంది. తెలంగాణ నీటి ఆసలు అన్నీ మునిగిపోయాయి. ప్రాజెక్టుల్లో నీరు ఉంటేనే కదా కాలువ ఆ నీరు పొలానికి చేరడం వల్ల లబ్ధి. వర్షం లేకపోతే నీరు ఇష్టం ఉన్నా లేకున్నా ఆగదు. విత్తనం కొనాలి. విత్తనం వేయాలి. మందులు కొనాలి. భూమిదున్నుకోవాలి. నీరు లేకపోతే బోరు నమోదుకి డబ్బులు దండగ. పెరుగుతున్న పంట నిలబెట్టుకోవడానికి మళ్లీ బోరు వేయాల్సి వస్తుంది. భూమి వాగు తగ్గిన ప్రతి దశలో రైతు ఇప్పుడు ఇరుక్కుపోతూనే ఉన్నాడు. కొన్ని ప్రాంతాల్లో రైతులు ఇప్పటికీ పంటలను ఎలా కాపాడుకోవాలనే పరిస్థితి వస్తోంది. ఒకసారి నాట్లు వేసి ఎండిపోతే మరోసారి పెట్టాలని చూస్తారు. రెండోసారి కూడా బావి రాకపోతే మరోసారి అప్పు చేయాల్సి వస్తుంది. పండగల రావడంతో పంట సాగు వేస్తే పొలంలో అప్పులు ముదిరితే మరి ఎలా ప్రాజెక్టులు వేస్తారో రాజకీయ వేత్తల మెడలొంచుతాడని అనిపిస్తోంది? ఆ ప్రాంతపు ప్రజాప్రతినిధులు అధికారులు, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. రాజకీయ పార్టీలకు నీరు ఒక రాజకీయ అంశం కావచ్చు. కానీ రైతుకు మాత్రం నీరు జీవన్మరణాంశం. పంటకు నీరు కావాలి. పంట చేతికి రావాలి. పంట దిగుబడితో ప్రతి రైతు రాబడి తెచ్చుకోవాలి. అప్పు తీర్చాలి. ఆకలి తీర్చుకోవాలి. ప్రజల ఆకలి తీర్చాలి. నీటి లభ్యతపైన కేవలం ప్రాజెక్టుల భద్రత అనుకుంటే సరిపోదు. ఆయకట్టు చివరి భూములకి రైతు పొలం వరకు పారాలి. ఇంకా వర్షం పడాలి. ఎండ పెరిగింది. గాలి వీస్తోంది. మంచు పడుతోంది. పదేళ్ల కాలంలో పడినంత వర్షపాతం కన్నా ముందే ఈ ఆగస్టులో వర్షం తగ్గింది. ఏ మండలంలో లోటు సమైక్యంగా ఉంది. ఏ ప్రాంతాల్లో చూపులు ఆశలు నిరాశలయ్యాయి. వర్షం లేనప్పుడు మండలాలు వర్షాభావంగా ఉన్నాయి. ఈ కోణంలోనే పరిశీలిస్తే వర్షాభావ తీవ్రత ఎంత పెద్దదో అర్థమవుతుంది. సుదీర్ఘ వర్షాలు ఇయ్యనందుతోనూ వర్షం మూఖం చాటేసింది. జూన్ 1 నుంచి సెప్టెంబర్ 6 వరకు రాష్ట్రంలో సాధారణంగా 492.8 మిల్లీమీటర్ల వర్షం పడాలి. కానీ ఇప్పటివరకు 208.9 మిల్లీమీటర్లే నమోదైంది. అంటే ఏకంగా 58 శాతం వర్ష లోటు. 28 జిల్లాల్లోనూ లోటు పరిస్థితి ఉంది. అత్యధికంగా కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో 77.5 శాతం, భద్రాద్రిలో 71.4 శాతం, వికారాబాద్‌లో 50.4 శాతం లోటు నమోదైంది. దీంతో వర్షాకాలం వ్యవసాయంలో పంట దిగుబడులు తగ్గడం, బోరుబావులు, ప్రాజెక్టుల నీటి నిల్వలపై ప్రభావం పడుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లాను ప్రాజెక్టుల పరిస్థితి దుర్భరం. చెరువులు, వాగులు ఎంకి వరకు ఎండిపోతుండటంతో... అల్పపీడనం ఎంత వరకు ఆదుకుంటుందో భూగర్భ జలాలు ఎంత పడిపోతున్నాయో జిల్లాల్లో పరిస్థితి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది. గ్రామాల్లో చెరువులు, కుంటలు, కాలువల పరిస్థితి ఎలా ఉందో ఆలోచించండి. ఒక గ్రామాన్ని తీసుకుంటే ఈ సమయ రికార్డు విశ్లేషిస్తే కనిపిస్తోంది. ఆ గ్రామంలో సాధారణంగా ఎలాంటి వర్షాలు పడతాయో... ఈసారి మంచి ఎండొచ్చింది. చెరువులలో ఎంత నీరు వస్తోంది. బోర్లలో నీటి మట్టం ఎంత తగ్గింది. ఎన్ని బోర్ల వేసినా నీరు రాకపోవడం వల్ల ఎంతమంది ఎంత ఖర్చు చేశారు? ఎన్ని ఎకరాల్లో పంట సాగు చేస్తున్నారు? ఎంతమందికి నీరు అందింది. ఎంత పెట్టుబడి పెట్టారు. పంట దెబ్బతింటే రైతుకు ఎంత నష్టం వచ్చింది. చివరికి ఎంత అప్పు మిగిలింది. ఈ లెక్కలు ఒక గ్రామం నుంచి రవాణా తెలంగాణ మొత్తం నీటి కష్టాన్ని ఇట్టే తెలిసేలా చేస్తున్నాయని వాతావరణం. సాధారణ సాగు విస్తీర్ణం 124.4 లక్షల ఎకరాలు. రబీలో సెప్టెంబర్ 2 నాటికి 118.6 లక్షల ఎకరాల్లో పంటలు వేశారు. అలాగే సాధారణ సాగులో ఆయకట్టు 90 శాతం పూర్తయింది. గతంతో జులై సమయానికి 128.5 లక్షల ఎకరాల్లో పంటలు వేశారు. పత్తి, వరి, ఇతర పంటల విస్తీర్ణం 76.2 లక్షల ఎకరాలు. ఈసారి కేవలం 67.8 లక్షల ఎకరాలు. గతేడాదితో పోల్చుకుంటే 16.4 లక్షల ఎకరాలు తగ్గింది అని తెలిపారు. సాగులో వరివిస్తీర్ణం 24.1 లక్షల ఎకరాలుగా నమోదు కాగా రికార్డు స్థాయిలో సెప్టెంబర్ 4 నాటికి 1,086 లక్షల హెక్టార్ల స్థలంలో పంటల సాగు జరిగింది. అలాగే దాదాపు 203.5 మిలియన్ల హెక్టార్లలో పంటలు వేశారు. గతంలో ఇదే సమయంలో పోలిస్తే దేశంలో సాగు విస్తీర్ణం 1.6 లక్షల హెక్టార్లుగా ఉంది. సందర్భాలలో సగం పండిన నీటిలో మిరప పంట దిగుబడి తగ్గింది. వరిసాగులో ఎంత తగ్గింది. సొంతభూమి ఎంత నిల్వ ఉంది. కౌలురైతుల్లో ఎంత వికటించింది. నీరు పారడానికి ఎంత మేలైంది. ఆ నీటితో ఎంత పంట పండింది. ఆ పంటతో రైతు పొందే ఆదాయం ఎంత మిగిలింది. ఈ మొత్తం లెక్క తెలంగాణ నీటి ఆసరా తీవ్ర ఆశాజనకంగా లేదు. చెరువుల నీటిని కాపాడుకోవాలి. ప్రాజెక్టు నీటిని పొలానికి మళ్లించాలి. రైతు పంట పండించాలి. పంటకు మంచి ధర రావాలి. అప్పు తీరాలి. అప్పుడే సీడ్స్ ఉన్న రైతు జీవితంలో మంచి ఫలాలను అందుకుంటాడు. ఐతే కేవలం సాగు నీరు మాత్రమే కాదు తాగే నీటికీ తీవ్రమైన ఇబ్బంది ఉంటుంది. ఇ సమస్యన్ని నివారించేది కేవలం వర్షం కాదు. మన నీటి నిర్వహణ అనే ది నిజం. ఆ దిశగా పాలకులు ఆలోచిస్తే భవిష్యత్తు ఆందోళనకరంగా ఉండదు.

## మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఇఎస్ఐ లబ్దిదారులకు ఉచిత వైద్య శిబిరం



**రామగిరి, (వార్త సంధ్య) సెప్టెంబర్ 10. :**
మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న ఇఎస్ఐ లబ్దిదారులకు గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.కరీంనగర్ కు చెందిన ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిబిరాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ.ఉదయ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.ఇఎస్ఐ లబ్దిదారులకు బిసి,షుగర్,ఇసిజి వైద్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం అబ్దిదారులకు ఇఎస్ఐ సేవలు ఎలా ఉపయోగించుకోవాలో సిబ్బందికి అవగాహన కల్పించారు.150 మంది లబ్దిదారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో డాక్టర్లు ఎల్లంకి వినయ్,ఆకృతి,ఆసుపత్రి మేనేజర్ గజవెల్లి గణేష్, వైద్య సిబ్బంది,కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి,డిస్పెన్సరీ ఇంచార్జి బాసాని రమేష్,సిబ్బంది

## మంథని జేఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన హ్యాకథాన్ పోటీలు



**రామగిరి (వార్త సంధ్య) సెప్టెంబర్ 10. :**
గత రెండు రోజులుగా మంథని జేఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న అంతర్గత హ్యాకథాన్ పోటీలు గురువారం ముగిశాయి.అంతర్గత హ్యాకథాన్ పోటీల్లో 40 టీంలు పాల్గోన్నాయి.అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఐదు టీంలు జాతీయ స్థాయి హ్యాకథాన్ పోటీలకు ఎంపికయ్యాయి.మొదటి బహుమతి ఇందు వర్షిణి టీం, రెండవ బహుమతి స్వాతి టీం,మూడవ బహుమతులను మణికుమార్, ఆదిత్యచారి,మహావర్షణ్ టీంలు దక్కించుకున్నాయి.గెలుపొందిన టీంలకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయకుమార్ బహుమతులు అందజేశారు.జాతీయ స్థాయి హ్యాకథాన్ పోటీలు అక్టోబర్ మాసంలో ఉంటాయని,వీటిలో మంథని టీంలు సత్తా చాటాలని ఉదయకుమార్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కన్వీనర్ అండ్ స్పోక్ ఆజ్మీర నరహరి,డిపార్ట్మెంట్ సమన్వయకర్తలు విద్యాసాగర్,శ్రీలత,వై.సంతోష్,మధు,తిరుపతి,శ్రీధర్,మహేందర్,విద్యార్థి కోఆర్డినేటర్స్ నిఖిత్,నిఖిల్,తేజ,గౌసఖాజా, మానస,సాయిశరణ్య,జ్యూరి సభ్యులు రాజేశ్ కుమార్,జి శ్రీకాంత్,పి స్వప్న, కెహరిప్రియ,సిహెచ్ గజేందర్,విద్యార్థులు పాల్గొన్నారు.

## సాతారంలో ఘనంగా SGFI మండల స్థాయి క్రీడా పోటీలు




**(వార్త సంధ్య) సెప్టెంబర్ 10. : మల్లాపూర్ :**
మల్లాపూర్ మండల స్థాయి SGFI (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా క్రీడా పోటీలు గురువారం సాతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ZPHS) ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వీజూ మల్లాపూర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ, మండల స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులు తదుపరి స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లను నిర్వాహకులు సమర్థవంతంగా చేపట్టారు. పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. విజేతలకు అభినందనలు తెలియజేస్తూ, క్రీడల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థిని నిర్వాహకులు ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో AMO, N. శ్రీహరి, GHM ZPHS సాతారం, K. లక్ష్మణ్, GHM ZPHS ముత్యంపేట, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, SGFI సెక్రటరీ వినోద్ PETలు, క్రీడా నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తపస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మూల రామకృష్ణ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక





**( (వార్త సంధ్య) సెప్టెంబర్ 10. : ప్రతినిధి హన్మకొండ)**
ఈరోజు సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ మర్కాజిలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నిక జరిగింది. ఎన్నికల కన్వీనర్ గా డాక్టర్ మునికుంట్ల శ్రీనివాస్ వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు బత్తిని వీరస్వామి గౌడ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మునికుంట్ల శ్రీనివాస్ రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ కో కన్వీనర్ ప్రతాపగిరి శ్రీనివాస్ పరామరాధ్యుల సుధాకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బత్తిని వెంకటరమణ జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకం సతీష్, అల్లం మాధవి మరియు తపస్ హనుమకొండ జిల్లా వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు. జిల్లా కార్యవర్గ సభ్యులు. మరియు రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

# నిజాం రాచరికాన్ని ఓడించిన చరిత్ర కమ్యూనిస్టులదే

**-సెప్టెంబర్ 11 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు**

**-సెప్టెంబర్ 11న జరిగే ప్రారంభ వారోత్సవాలకు తక్కళ్లపల్లి రాక**

**-సీపీఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి**




**హనుమకొండ (వార్త సంధ్య) సెప్టెంబర్ 10. :**
: నిజాం రాచరికాన్ని ఓడించిన చరిత్ర కమ్యూనిస్టులదేనని, తెలంగాణ యోధుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని సీపీఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అన్నారు. గురువారం గుండ్ల సింగారంలోని సురవరం సుధాకర్ రెడ్డి నగర్ లో సిపిఐ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఐ మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి హాజరై మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించినా కూడా తెలంగాణ ప్రాంతం నైజాం రాజు ఆధీనంలో ఉండి నియంత, నిరంకుశ పాలన వల్ల భూస్వాములు, పటేల్, పట్వారి లు గ్రామాలలో తమ ఆగడాలు పెట్రేగి పోతున్న సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, వెట్టి చాకిరి, బానిసత్వంకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, మక్దూం మొయినుద్దీన్ పిలుపునిచ్చారని తెలిపారు. ఆ పిలుపునందుకుని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిందని, 3000 గ్రామాలను విముక్తి చేసిందని, 4500 మంది కమ్యూనిస్టులు తమ రక్తాన్ని చిందించి ప్రపంచ చరిత్రను సృష్టించారని తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితమే 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమయిందని కొనియాడారు. నిజాం రాచరికాన్ని ఓడించిన చరిత్ర ముమ్మాటికి కమ్యూనిస్టులదే అన్నారు. తెలంగాణ యోధుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని పాలక ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 11 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు, దానిలో భాగంగా సెప్టెంబర్ 11న హనుమకొండ జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయం నుండి ఏకశిల పార్క్ టాను నాయక్ విగ్రహం వరకు వందలాది మందితో ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు హాజరవుతున్నారని తెలిపారు. సెప్టెంబర్ 11న జరిగే ప్రారంభ కార్యక్రమాన్ని, సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జిల్లా వ్యాప్తంగా జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రద చేయాలని వారు ప్రజలను కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, మండల సహాయ కార్యదర్శి గుంటీ రాజేందర్, నాయకులు పూజారి అమృతయ్య, మామునూరి దామోదర్, కేతపాక ప్రసాద్, గుంటీ రజిత, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ నోటీస్ లకు స్పందించకుంటే...ఓటు గల్లంతు

**-ఆధారాలతో హాజరు కావాలి**

**-రామగిరి తహసీల్దార్ పర్నంది సుమన్**



**రామగిరి, (వార్త సంధ్య) సెప్టెంబర్ 10. :**
కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఆర్ఆర్) ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా స్పందించాలని రామగిరి తహసీల్దార్ పర్నంది సుమన్ సూచించారు.నోటీసులు అందుకున్న వారు నిర్ణీత గడువులోగా అవసరమైన ధ్రువపత్రాలతో హియరింగ్‌కు హాజరు కావాలని కోరారు.రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీలో గురువారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు తహసీల్దార్ పర్నంది సుమన్ హాజరై ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా,అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు కొనసాగించే ఉద్దేశంతో నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు.ఇంటి పేరు,ఓటరు పేరు,వయస్సు తదితర వివరాల్లో తేడాలు ఉన్నవారు సంబంధిత ఆధారాలను సమర్పించి వివరాలను సరిచేసుకోవాలని సూచించారు.అలాగే 2002 నాటి ఓటరు జాబితాలో తమ కుటుంబ సభ్యుల వివరాలను మ్యాపింగ్ చేసుకోవాలని తెలిపారు.నోటీసులకు స్పందించకుండా, నిర్ణీత గడువులోగా అవసరమైన పత్రాలు సమర్పించకపోతే ఓటరు జాబితాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు కేటాయించిన హియరింగ్ తేదీన సంబంధిత ఆధారాలు,అవసరమైన సర్టిఫికెట్లు, ఫారంతో హాజరుకావాలని అధికారులు తెలిపారు.ఏవైనా సందేహాలు ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.గ్రామసభలో ఓటర్లు అడిగిన పలు సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఓటరు వివరాల సవరణ,అవసరమైన ధ్రువపత్రాలు,హియరింగ్ ప్రక్రియ తదితర అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహేష్,జీపీఓ పెర్క వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్‌కుమార్,వార్డు సభ్యులు పబ్బ స్రవంతి వెంకటేష్,కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్,బత్తిని ప్రశాంత్, కలవెన రవి,నాయకులు సందేవేన కుమార్, ఇజ్జగిరి సంపత్,కొవ్వూరి సురేష్, అమరగొండ శ్రీనివాస్,బోగే సతీష్,బెజ్జాల రాజయ్య,ముడుసు హరీష్,మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం కీలకం



**పెద్దపల్లి, (వార్త సంధ్య) సెప్టెంబర్ 10. :**
ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల సమగ్ర అభివృద్ధిలో తల్లి, దండ్రుల పాత్ర అత్యంత కీలకమని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీరాములు అన్నారు. జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో గురువారం పెద్దపల్లిలోని శ్రీనివాస గార్డెన్స్‌లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లి, దండ్రుల కోసం జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్ అవకాశాల కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. పిల్లలను పరిమితులతో చూడకుండా, వారిలోని ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. తల్లి, దండ్రులు ప్రేమ, ఆత్మవిశ్వాసం, ప్రోత్సాహంతో పిల్లలను ముందుకు నడిపించాలని కోరారు. అంజా రెడ్డి మాట్లాడుతూ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయినప్పటికీ ఆత్మవిశ్వాసం, పట్టుదలతో జీవితంలో ముందుకు సాగిన తన ప్రయాణాన్ని వివరించారు. ఆయన మాటలు తల్లి, దండ్రులకు స్ఫూర్తినిచ్చాయి. రిటైర్డ్ ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సరైన అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తే ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు కూడా ఉన్నత విజయాలు సాధించగలరన్నారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి హరిబాబు పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు తల్లి, దండ్రుల ప్రేమ, సంరక్షణ, ప్రోత్సాహం అవసరమని తెలిపారు. అపోలో ఆసుపత్రుల బాల వైద్య నిపుణులు జగదీష్ పిల్లల శారీరక, మానసిక, నాడీ వ్యవస్థ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. అభివృద్ధి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి అవసరమైన చికిత్స, శిక్షణ అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఈ సమన్వయకర్త కవిత, ప్రణాళిక సమన్వయకర్త చేపూరి మల్లేష్ గౌడ్, మండల విద్యాధికారులు, అధికారులు, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లి, దండ్రులు పాల్గొన్నారు. పిల్లలకు సమాన అవకాశాలు కల్పించి విద్య, ఆరోగ్యం, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించేలా తల్లి, దండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారు పిలుపు ఇచ్చారు..

## రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామడుగు ప్రభాకర్ కన్నుమూత



**(వార్త సంధ్య) సెప్టెంబర్ 10. : మంథని,**
మంథని ప్రాంతంలో చదరంగం ఆటకు జీవం పోసిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, ఆధ్యాత్మిక చింతనా పరుడు రామడుగు ప్రభాకర్ 90 సం"లు గురువారం ఆకస్మికంగా కన్నుమూశారు. ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, క్రీడాభిమానులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. చదరంగంపై అపారమైన ఆసక్తితో ఎందరో యువతకు ప్రభాకర్ స్ఫూర్తిగా నిలిచారు. మంథనిలో చదరంగాన్ని ప్రోత్సహించడంతో పాటు అందరిలో ఆటపై ఆసక్తిని పెంచారు. ఆయన ప్రావీణ్యాన్ని గుర్తించి ఆ కాలంలో పలువురు ప్రేమతో గ్రాండ్ మాస్టర్ అని పిలిచేవారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి పదవీ విరమణ అనంతరం ఆయన పూర్తిగా ఆధ్యాత్మిక సేవతో పనిచేశారు. మంథనిలోని హరే రామ హరే కృష్ణ ఆశ్రమం స్థాపకుడిగా కొనసాగుతూ ప్రతినిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. ప్రభాకర్‌కు భార్య రాధామణి, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు శ్రీనివాస్ మంచిర్యాల సాయిబాబా ఆలయంలో 35 సంవత్సరాలు పూజారిగా సేవలందించి, ప్రస్తుతం మంథనిలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో అర్చకులుగా కొనసాగుతున్నారు. చిన్న కుమారుడు ఖతర్‌లో ఉద్యోగం చేస్తున్నారు. చదరంగా ఆటలో ప్రోత్సాహకుడిగా, ఉపాధ్యాయుడిగా, ఆధ్యాత్మిక సాధకుడిగా ప్రభాకర్ అందించిన సేవలు మంథని ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పలువురు పేర్కొన్నారు. ఆయన మృతి మంథని ప్రాంతానికి తీరని లోటుగా భావిస్తూ సంతాపం వ్యక్తం చేశారు..

## జోర్డాన్‌పై దాడిలో పలు అమెరికా విమానాలు ధ్వంసం !



**టెహ్రాన్: (వార్త సంధ్య) సెప్టెంబర్ 10. :**
జోర్డాన్‌లో ఉన్న ఎయిర్‌బేస్‌పై ఇరాన్ జరిపిన దాడిలో పలు అమెరికా విమానాలు(ఖూ్రాశ్రీఖఅవం) ధ్వంసం అయినట్లు ఓ నివేదిక రిలీజైంది. ఏ-10 థండర్‌బోల్ట్.. వార్తాగ్ విమానాన్ని పేల్చేశారు. దాని రెక్క మిస్సైనట్లు గుర్తించారు. ఇక మరో ఎఫ్-15 యుద్ధ విమానాలు 8 వరకు డ్యామేజ్ అయినట్లు రిపోర్టులో తెలిపారు. ముఫాఫక్ సాల్తీ ఎయిర్ బేస్‌పై జరిగిన దాడిలో ఆ నష్టం జరిగింది. ఇరానీ దాడులను తిప్పికొట్టేందుకు జోర్డాన్‌లోని అమెరికా దళాలు సుమారు 30 పేట్రియాట్ క్షిపణులను ఫైర్ చేసినట్లు తెలిసింది. 5 ఇరానీ ట్యాంకర్లను పేల్చిన ఘటనకు ప్రతీకారంగా ఇరాన్ దాడులకు దిగింది. జోర్డాన్‌లో ఉన్న బేస్‌తో పాటు 8 ట్యంకర్లు, రెండు యుద్ధ నౌకలపై దాడి చేసినట్లు ఐఆర్జీసీ తెలిపింది. ముఫాఫక్ సాల్తీ ఎయిర్ బేస్ నుంచి అమెరికా అనేక యుద్ధ విమానాలను ఆపరేట్ చేస్తున్నది.

## జైలులో చిన్మయ కృష్ణ దాస్..

**-చివరి కోరిక తీరకుండానే తల్లి మృతి**



**ఢాకా: (వార్త సంధ్య) సెప్టెంబర్ 10. :**
బంగ్లాదేశ్‌లోని హిందూ సాధువు చిన్మయ కృష్ణదాం ప్రస్తుతం అక్కడి జైలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే ఆయన మాతృమూర్తి సంధ్యా రాణి ధార్ కన్నుమూశారు. కానీ ఆమె తన చివరి కోరిక తీర్చుకోకుండానే ప్రాణం విడిచారు. చివరి క్షణాల్లో తన కుమారుడు చిన్నయ కృష్ణదాస్‌ను చూడాలని ఆమె ఆకాంక్షించారు. కానీ బంగ్లాదేశ్ ప్రభుత్వం కృష్ణదాస్‌కు పెరోల్ ఇవ్వలేదు. 2024లో షేక్ హసీనా ప్రభుత్వం కూలిన తర్వాత బంగ్లాదేశ్ సనాతన జాగరణ్ మంచ్ ప్రతినిధిగా ఉన్న కృష్ణదాస్‌ను అరెస్టు చేశారు. తల్లి మృతిచెందిన తర్వాత గురువారం కృష్ణదాస్‌కు 5 గంటల పాటు పెరోల్ జారీ చేశారు. చత్తోగ్రామ్‌లో ఉన్న శ్రీ శ్రీ పుండరిక్ ధామ్ ఆశ్రమంలో సంధ్యా రాణి కన్నుమూశారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆమె తన చివరి క్షణాలను కొడుకు ఆశ్రమంలోనే గడిపారు. జైలులో కృష్ణదాస్ ఆరోగ్యం క్షీణించినట్లు తెలుసుకున్న తమ తల్లి తీవ్ర మనోవేదనకు గురైనట్లు చిన్మయ సోదరుడు రంజన్ కుమార్ ధార్ తెలిపారు. బంగ్లాదేశ్ జాతీయ జెండాను కించపరిచారన్న ఆరోపణలపై 2024, నవంబర్ 25వ తేదీన ఢాకా విమానాశ్రయంలో చిన్మయ కృష్ణదాస్‌ను అరెస్టు చేశారు. చిన్మయ అరెస్టుతో ఆయన మద్దతుదారులు, పోలీసుల మధ్య హింసాత్మక ఘర్షణ జరిగింది.

## హద్దులు ఉండాల్సిందే

**పిల్లల సోషల్ మీడియా వినియోగంపై సుప్రీంకోర్టు**



**న్యూఢిల్లీ: (వార్త సంధ్య) సెప్టెంబర్ 10. :**
సోషల్ మీడియా ఖాతాల విషయంలో మైనర్లకు రక్షణ చర్యలు అవసరమని పేర్కొన్న సుప్రీం కోర్టు ఈ విషయంలో వివరణ ఇవ్వాలంటూ కేంద్రాన్ని ఆదేశించింది. సామాజిక మాధ్యమ ఖాతాలను మైనర్లు నిర్వహించకుండా నిషేధం విధించాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. భారతదేశ చట్టాల ప్రకారం ఒక మైనర్ ఒప్పందం కుదుర్చుకోవడం నిషేధమని, అలాంటప్పుడు వారు సామాజిక మాధ్యమంలో ఖాతాలు సృష్టించేటప్పుడు ఆన్‌లైన్ ఒప్పందాలను ఎలా అంగీకరిస్తారంటూ ఓ ఎన్జీవో సంస్థ కేసు దాఖలు చేసింది. సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం దీనిపై వివరణ ఇవ్వాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖలతో పాటు కార్మిక, న్యాయ శాఖలకు నోటీసులు జారీ చేసింది.

## సీఎం మారినా పాలన మారలే!

**డీకే వంద రోజుల పాలనపై కన్నడ ప్రజల విమర్శలు**

**బెంగళూరు, (వార్త సంధ్య) సెప్టెంబర్ 10.**
కర్ణాటక ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ పాలనకు 100 రోజులు పూర్తయ్యింది. ముఖ్యమంత్రి మారినా పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఈ ఏడాది జూన్ 3న శివకుమార్ సీఎంగా



బాధ్యతలు చేపట్టారు. సీఎంగా సమర్థవంతమైన పాలనతో పాటు అసంతృప్తితో ఉన్న వారిని బుజ్జగించాల్సిన తక్షణ బాధ్యత ఆయనపై పడింది. అయితే వందరోజుల పాలనలో పలు వైఫల్యాలు చోటుచేసుకున్నాయి. పార్కుల సవరణ బిల్లుపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది.

# బ్రిక్స్ అతిథులకు నోరూరించే విందు

**-దేశాధినేతల కోసం ప్రత్యేక వంటకాలతో సిద్ధమవుతున్న హోటళ్లు**
**-ఆరు ప్రాంతాల ప్రసిద్ధ వంటకాలకు మెనూలో చోటు**
**-కశ్మీరీ వాల్‌నట్స్, తమిళనాడు మురుకు, రాజస్థాన్ మినీ కచోరీ**
**-పురాణీ ఢిల్లీ మైదా కాజు, మహారాష్ట్ర భకర్‌వడీ, బెంగాల్ కుచో నిమక్కీ**
**-మిల్లెట్ బిస్కెట్లు, గ్రనోలా బార్స్‌తో మరిన్ని రుచులు**
**-గలౌటి కబాబ్స్, తందూరి బేక్డ్ బ్రెడ్స్ ప్రత్యేక ఆకర్షణ**
**-జాతీయ పుష్పం కమలంతో ప్రత్యేక తినుబండారం**
**-గులాబీలు, కుంకుమపువ్వు, యాలకులతో ఎడిబుల్ లోటస్**
**-ఢిల్లీ లీలా ప్యాలెస్, తాజ్ మహల్, ది లలిత్ హోటళ్లలో ఏర్పాట్లు**
**-సెప్టెంబర్ 12, 13న ఢిల్లీలో బ్రిక్స్ సమావేశాలు**




**న్యూఢిల్లీ: (వార్త సంధ్య) సెప్టెంబర్ 10. : :**
బ్రిక్ సమావేశాలకు విచ్చేస్తున్న దేశాధినేతల కోసం నోరూరించే వంటకాలు సిద్ధం చేస్తున్నారు. పోలీసుల భద్రతా ఏర్పాట్లలో మునిగిపోగా.. నగరంలోని మూడు ప్రముఖ హోటళ్ల చెఫ్‌లు పలురకాల పసైందన రెసిపీలపై దృష్టి సారిస్తున్నారు. ప్రాంతీయ వంటకాలతో బ్రిక్స్ అధినేతల మనసు చూరగొనాలనే ఉద్దేశంతో జనం మెచ్చిన వాటిని వండి వార్చనున్నారు. ఇంతకూ జాబితాలో ఏమే ఉన్నాయంటే.. కశ్మీరీ వాల్‌నట్స్, తమిళనాడు మురుకు, రాజస్థాన్ మినీ కచోరీతో పాటు మరిన్ని వైవిధ్యమైన రుచులతో లొట్టలే కడుపారా తినేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పద్దెనిమిదో బ్రిక్స్ సమావేశాలకు భారత్ ఆతిథ్యమిస్తోంది. దేశరాజధాని ఢిల్లీలో రెండురోజుల పాటు జరిగే సదస్సుకు విచ్చేస్తున్న దేశాధినేతలకు పసైందన విందు భోజనం సిద్ధం చేస్తున్నారు చెఫ్‌లు. బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొననున్న అతిథులకు నగరంలోని మూడు ప్రముఖ హోటళ్లు నోరూరించే రుచులను సిద్ధం చేయనుంది. ఎన్డీటీవీ ప్రత్యేక కథనం ప్రకారం.. ఈ సదస్సుకు వస్తున్న ప్రముఖుల కోసం ఇప్పటికే మెనూ ఖరారు చేశామని లీలా ప్యాలెస్, తాజ్ మహల్, ది లలిత్ హోటల్ చెఫ్‌లు తెలిపారు. బ్రిక్స్ సమావేశాల సందర్భంగా దేశాధినేతలకు, ప్రతినిధులకు మన దేశంలోని ఆరు ప్రాంతాల్లోని పాపులర్ వంటకాలను వడ్డించనున్నారు. వీటిలో.. స్పైస్డ్ వాల్‌నట్స్(కశ్మీర్), మైదా కాజు (పురాణీ ఢిల్లీ), మురుకు(తమిళనాడు), భకర్‌వడీ(మహారాష్ట్ర), కుచో నిమక్కీ(బెంగాల్), మినీ కచోరి(రాజస్థాన్)లు మెనూలో ఉన్నాయి. వీటితో పాటు మిల్లెట్ బిస్కెట్లు, గ్రనోలా బార్స్, గలౌటి కెబాబ్స్, తందూరి బేక్డ్ బ్రెడ్స్, చైనీస్ క్యాబేజీ, కీడ్నీ బీన్ స్వీట్(జపాన్ స్టయిల్) వంటి రుచులను సిద్ధం చేస్తున్నారు.
కమలంను తినొచ్చు.. జాతీయ పువ్వు కమలంను కూడా సర్వ్ చేయనున్నారు. వరసలుగా ఆకట్టుకునేలా ఉండే ఈ పువ్వును తినుబండారంగా తయారుచేయనున్నారు. బ్రిక్స్ ఇండియా 2026ను ప్రతిబింబించడమే ఈ ఎడిబుల్ లోస్ ఉద్దేశమని చెఫ్‌లు పేర్కొన్నారు. గులాబీలు, కుంకుమపువ్వు, యాలకులు.. మనదేశంలో లభించే రకరకాల పండ్లతో ఈ కమలాన్ని తీర్చిదిద్దనున్నారు.

# రీట్వీట్ చేయనందుకు మేనల్లుడిని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన మాయావతి..

**-ఎస్పీలోకి ఆహ్వానించిన అఖిలేష్**



**న్యూఢిల్లీ: (వార్త సంధ్య) సెప్టెంబర్ 10. :**
ఉత్తర ప్రదేశ్ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. తన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను బీఎస్పీ నుంచి మరోసారి సస్పెండ్ చేశారు ఆ పార్టీ అధినేత్రి మాయావతి. అది కూడా తన ట్వీట్‌ను రీట్వీట్ చేయనందుకు. ఆకాష్ సస్పెన్షన్ అనంతరం.. అతడిని తన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ)లోకి చేరాలని ఆ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఆహ్వానించారు. అది కూడా అఖిలేష్ యాదవ్ గురువారం బహిరంగంగా ఆహ్వానించారు. ఆకాష్ ఆనంద్.. బీఎస్పీ అధినేత్రి మేనల్లుడు. ఆ పార్టీలో జాతీయ ప్రతినిధిగా పని చేశారు. అయితే, ఈ నెల 3న ఆయనను పదవి నుంచి మాయావతి తప్పించారు. అయితే, పార్టీలో సాధారణ కార్యకర్తగా కొనసాగవచ్చని చెప్పారు. అలాగే, ఆకాష్‌కు పార్టీ పదవి కావాలంటే.. ఆయన మామ, రాజ్యసభ మాజీ ఎంపీ అశోక్ సిద్ధార్థ్‌ను రాజకీయాల నుంచి తప్పుకోవాలని సూచించారు. దీంతో తాను రాజకీయ సన్యాసం తీసుకుంటున్నానని, ఇకపై రాజకీయాలకు దూరంగా ఉంటానని అశోక్ సిద్ధార్థ్ ప్రకటించారు. మాయావతి కోరినట్లుగా ఆకాష్ ఆనంద్ మామ రాజకీయాల నుంచి తప్పుకొన్నప్పటికీ.. మేనల్లుడిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు గురువారం ప్రకటించారు. అయితే, ఆకాష్‌ను పార్టీ నుంచి తొలగించడానికి గల కారణాన్ని కూడా మాయావతి వివరించారు. ఆకాష్ రాజకీయ బాధ్యతలు అప్పగించే విషయంపై మాయావతి ఎక్స్ వేదికగా ప్రకటించారు. అయితే, ఈ ట్వీట్‌ను ఆకాష్ రీట్వీట్ చేయలేదు. తన మంచి కోసం చేసిన ఒక ట్వీట్‌ను ఆకాష్ కనీసం రీట్వీట్ కూడా చేయలేదని, అది అతడి విధేయతను సూచిస్తుందని మాయావతి విమర్శించారు. అలాంటి ఆకాష్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో అతడి రాజకీయ భవిష్యత్ విషయంలో అనేక ప్రచారాలు జరుగుతున్నాయి. ఆయన ఎస్పీలో చేరబోతున్నారంటూ ప్రచారం మొదలైంది. ఈ నేపథ్యంలోనే సమాజ్‌వాదీ పార్టీ స్పందించింది. ఆ పార్టీ అధికార ప్రతినిధి అశుతోష్ వర్మ మాట్లాడుతూ ఆకాష్ తమ పార్టీలో చేరుతామంటే ఆహ్వానిస్తామని ప్రకటించారు. అనంతరం మాజీ సీఎం, ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఆకాష్‌ను తమ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. అయితే, ఆకాష్ ఏ పార్టీలో చేరుతారనే విషయంలో ఇంకా స్పష్టత లేదు.


# హైవే పనులు ఆలస్యంపై సిగ్గుపడుతున్నా..

**ప్రారంభోత్సవానికి నేను రాను: నితిన్ గడ్కరీ**



**పనాజీ (వార్త సంధ్య) సెప్టెంబర్ 10. :**
ముంబై-గోవా రహదారి విస్తరణ పనులు నత్తనడకన సాగడంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల ఆలస్యంపై తాను సిగ్గుపడుతున్నట్లు చెప్పారు. అందుకే ఆ ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభోత్సవానికి తాను హాజరుకాబోనని ఆయన అన్నారు. గోవా రాజధాని పనాజీ సమీపంలోని పోర్వోరిమ్ వద్ద ఆరు లేన్ల ఎలివేటెడ్ రోడ్ కారిడార్‌ను కేంద్ర రహదారి రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గురువారం ప్రారంభించారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, కేంద్ర మంత్రి శ్రీపాద నాయక్, రాష్ట్ర ప్రజా పనుల శాఖ మంత్రి దిగంబర్ కామత్, పర్యాటక శాఖ మంత్రి రోహన్ ఖౌంటే తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడారు. ముంబై-గోవా రహదారి విస్తరణ పనులు నత్తనడకన సాగడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'ముంబై-గోవా హైవే పనులు ఇంత ఆలస్యం కావడం నాకు సిగ్గుగా అనిపించింది. అందుకే దాని ప్రారంభోత్సవానికి నేను రానని ముందే ప్రకటిస్తున్నా' అని అన్నారు. మరోవైపు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో జాప్యం, నాసిరకం పనులకు బాధ్యులైన కాంట్రాక్టర్లు, అధికారులపై కఠిన చర్యలు చేపడతానని నితిన్ గడ్కరీ హెచ్చరించారు. 'ఒక సంవత్సరంలోపే అత్యధిక సంఖ్యలో కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్ చేసి వారిపై చర్యలు తీసుకుంటా. అధికారులను సస్పెండ్ చేసి ఒక రికార్డు సృష్టించాలనుకుంటున్నా. ఇప్పుడు నేను దీన్ని ఆపబోను' అని అన్నారు. అలాగే అక్టోబర్‌లో ముంబై ఎయిర్‌పోర్ట్‌లో దిగి రోడ్డు మార్గంలో గోవాకు ప్రయాణించి ఆ రహదారిని స్వయంగా తనిఖీ చేస్తానని నితిన్ గడ్కరీ తెలిపారు. ఆ రహదారి ప్రయాణ సౌకర్యవంతంగా ఉందో లేదో అంచనా వేసి చర్యలు తీసుకుంటానని ఆయన వెల్లడించారు.

# వీడిన వ్యాపారి హత్య మిస్టరీ.. సొంత కోడలే హంతకులకు దిశానిర్దేశం



**లక్నో: (వార్త సంధ్య) సెప్టెంబర్ 10. :**
ఒక వ్యాపారి హత్య కేసు మిస్టరీ వీడింది. పార్టీలో ఉన్న ఆయన కోడలు హంతకులకు దిశానిర్దేశం చేసినట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడింది. ఈ నేపథ్యంలో ఇద్దరు నిందితులతో పాటు ఆ మహిళను కూడా అరెస్ట్ చేశారు. పార్టీలకు వెళ్లి ఆలస్యంగా ఇంటికి రావడంపై మామ నిఘా, ఇంటి ఖర్చులపై పెత్తనం లేకపోవడం వంటి కారణాలు ఈ హత్యకు కారణాలని పోలీసులు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. సెప్టెంబర్ 5న రాత్రివేళ కాన్పూర్‌లోని సంపన్న ప్రాంతమైన ఇందిరా నగర్‌లోని తన ఫ్లాట్‌లో 63 ఏళ్ల వ్యాపారి వినీత్ మినోచా దారుణ హత్యకు గురయ్యారు. దుండగులు ఆయనను 26 స్లారు కత్తితో పొడిచి చంపారు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు పార్టీ నుంచి ఇంటికి తిరిగి వచ్చిన కుమారుడు, కోడలు వినీత్ రక్తంమడుగుల్లో మరణించడాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా, బిజినెస్ మ్యాన్ వినీత్ హత్యపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తొలుత బయటవ్యక్తులు చేసిన హత్యగా భావించారు. ఇంట్లో విలువైన వస్తువులు లేదా నగదు చోరీ కాకపోవడంతో ఆ కుటుంబ సభ్యులపై అనుమానం వ్యక్తం చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా శనివారం రాత్రి సుమారు 9:30 గంటలకు వినీత్ కుమారుడు సుబ్రత్, కోడలు షాలు, వారి ఆరేళ్ల కుమారుడు పార్టీ కోసం ఇంటి నుంచి బయలుదేరారు. ఆ తర్వాత ఇద్దరు వ్యక్తులు ఆ ఇంట్లోకి చొరబడి లోపల దాక్కున్నారు. అయితే శనివారం రాత్రి 10.58 గంటలకు వినీత్ ఇంటికి తిరిగి వచ్చారు. సుమారు గంటన్నర పాటు లోపల ఉన్న ఆ ఇద్దరు వ్యక్తులు అనుకోకుండా ఆయనకు ఎదురుపడ్డారు. ఈ నేపథ్యంలో వారు కత్తులతో ఆ వ్యాపారిపై దాడి చేశారు. వినీత్ మెడ, ఛాతీపై 26 సార్లు కత్తులతో పొడిచి హత్య చేసి అక్కడి నుంచి పారిపోయారు. మరోవైపు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించిన పోలీసులు వినీత్ ఇంట్లో సుమారు 13 ఏళ్లు పని చేసిన మాజీ పనిమనిషి విశాల్ గౌతమ్, అతడి అనుచరుడు రాజ్ కిషోర్‌ను హంతకులుగా గుర్తించారు. ఎన్‌కౌంటర్ తర్వాత ఆ ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని ప్రశ్నించగా వ్యాపారి వినీత్ హత్యకు ఆయన కోడలైన 36 ఏళ్ల షాలు కుట్రపన్నినట్లు బయటపడింది. మామ హత్య కోసం ఆమె రూ.6 లక్షలకు విశాల్‌తో ఒప్పందం చేసుకుని అడ్వాన్స్‌గా రూ.2 లక్షలు చెల్లించింది. దీంతో విశాల్ డూప్లికేట్ కీ ద్వారా తన అనుచరుడితో కలిసి ఆ ఫ్లాట్‌లోకి ప్రవేశించాడు. కాగా, వినీత్ నిద్రిస్తున్నప్పుడు దిండుతో ఊపిరి ఆడకుండా చేసి సహజ మరణంగా చిత్రీకరించాలన్నది నిందితుల కుట్ర అని పోలీస్ అధికారి తెలిపారు. అయితే ఇంట్లో అటు ఇటు తిరుగుతున్న ఆయనకు విశాల్, రాజ్ కిషోర్ ఎదురుపడటంతో వారి ప్రణాళిక మారిందని చెప్పారు. వారిద్దరూ కత్తులతో ఆయనపై దాడి చేసి హత్య చేసినట్లు వివరించారు. భర్తతో కలిసి పార్టీలో ఉన్న కోడలు షాలు ఫోన్‌లో విశాల్‌కు సూచనలు ఇచ్చినట్లు కాల్ రికార్డ్స్ ద్వారా బయటపడిందన్నారు. మరోవైపు రాత్రుళ్లు పార్టీలకు వెళ్లి ఆలస్యంగా ఇంటికి రావడంపై సీసీటీవీల ద్వారా మామ వినీత్ నిఘా పెట్టడం, ఇంటి ఖర్చులపై పెత్తనం లేకపోవడం వంటి కారణాలతో కోడలు షాలు ఆయన హత్యకు కుట్రపన్నిందని పోలీస్ అధికారి తెలిపారు. మే 1 నుంచి హత్య జరిగిన రోజు వరకు షాలు, విశాల్ మధ్య మొత్తం 309 సార్లు టెక్స్ట్ మెసేజ్‌లు, ఫోన్ కాల్స్ జరిగాయని చెప్పారు. ఈ సంభాషణలలో వాట్సాప్ కాల్స్ కూడా ఉన్నాయని వివరించారు. మామ హత్య కుట్రలో తన పాత్రను దాచిపెట్టే వ్యూహంలో భాగంగానే షాలు తన భర్తతో కలిసి పార్టీకి వెళ్లినట్లు తెలుస్తున్నదని పోలీస్ అధికారి అన్నారు. ఆమెను కూడా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

వార్త సంధ్య

# ప్రోటీన్ పౌడర్లపై అపోహలు.. వాస్తవాలు ఇవే!



ప్రోటీన్ పౌడర్లు కేవలం బాడీబిల్డర్లు, క్రీడాకారులకే అవసరమనే అపోహ ఉంది. వాస్తవానికి రోజువారీ ప్రోటీన్ అవసరాలు ఆహారం ద్వారా తీరనప్పుడు వీటిని సప్లిమెంట్‌గా తీసుకోవచ్చు. ఆరోగ్యవంతులైన వారికి సిఫారసు చేసిన మోతాదులో తీసుకుంటే సాధారణంగా సురక్షితమే. అయితే కిడ్నీ, కాలేయ సమస్యలు ఉన్నవారు వైద్యుల సూచన తీసుకోవాలి. అన్ని ప్రోటీన్ పౌడర్లు ఒకేలా ఉండవు. వీ ప్రోటీన్, ప్లాంట్ ప్రోటీన్ వంటి వాటిలో పోషక విలువలు, పదార్థాలు మారుతాయి. వ్యాయామం చేసిన 30 నిమిషాల్లోపే తప్పనిసరిగా తీసుకోవాలనేది కూడా అపోహే. రోజంతా తీసుకునే మొత్తం ప్రోటీన్ పరిమాణమే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ప్రోటీన్ పౌడర్ సాధారణ ఆహారానికి ప్రత్యామ్నాయం కాదు. గుడ్లు, చేపలు, చికెన్, పప్పులు, పనీర్, టోఫు వంటి సహజ ఆహారాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఉత్పత్తి కొనుగోలు చేసేటప్పుడు నాణ్యత ధ్రువీకరణలు, పదార్థాల జాబితాను పరిశీలించడం తప్పనిసరి.




# సన్నగా ఉన్నా పీసీఓఎస్ రావచ్చు!

సాధారణంగా పీసీఓఎస్ అంటే అధిక బరువు ఉన్న మహిళల్లోనే వస్తుందని భావిస్తారు. కానీ శరీర బరువు సాధారణంగా ఉన్న మహిళల్లోనూ పీసీఓఎస్ వచ్చే అవకాశం ఉంది. దీనినే లీన్ పీసీఓఎస్ అంటారు. రుతుక్రమం సక్రమంగా రాకపోవడం, మొటిమలు, ముఖంపై అవాంఛిత రోమాలు, జుట్టు రాలడం, గర్భం దాల్చడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపించవచ్చు. లీన్ పీసీఓఎస్‌లో ఇన్సులిన్ నిరోధకత కూడా ఉండే అవకాశం ఉంది. దీంతో భవిష్యత్తులో ముందస్తు మధుమేహం, టైప్-2 మధుమేహం వంటి సమస్యల ముప్పు పెరగవచ్చు. అందువల్ల బరువు సాధారణంగా ఉందని ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు.

జీవనశైలిలో మార్పులు అవసరం: క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ప్రొటీన్లు--పీచు పదార్థాలు అధికంగా ఉండే సమతుల ఆహారం తీసుకోవడం, చక్కెరలు--ప్రాసెస్డ్ ఫుడ్స్ తగ్గించడం, తగినంత నిద్రపోవడం, ఒత్తిడిని నియంత్రించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. రుతుక్రమం తరచూ తప్పిపోవడం, అధిక మొటిమలు లేదా అవాంఛిత రోమాలు వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించి అవసరమైన హార్మోన్, రక్తంలో చక్కెర, ఇతర పరీక్షలు చేయించుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# రాత్రి పడుకునే ముందు యాపిల్ తింటున్నారా..?

**- అయితే, ఇది మీరు తప్పక తెలుసుకోవాల్సిందే..!**



రోజుకో యాపిల్ తింటే డాక్టర్‌తో పని ఉండదంటారు. యాపిల్‌లో ఫైబర్, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అయితే రాత్రి పడుకునే ముందు యాపిల్ తినడం అందరికీ అనుకూలంగా ఉండకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా జీర్ణ సమస్యలు, ఎసిడిటీ ఉన్నవారు రాత్రివేళ యాపిల్ తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

గ్యాస్, కడుపు ఉబ్బరం: యాపిల్‌లో పెక్టిన్ వంటి ఫైబర్ ఉంటుంది. రాత్రివేళ జీర్ణక్రియ కొంత మందగించడం వల్ల కొందరిలో గ్యాస్, కడుపు ఉబ్బరం, అసౌకర్యం కలిగే అవకాశం ఉంటుంది.

ఎసిడిటీ సమస్య: యాపిల్‌లో సహజ ఆమ్లాలు ఉండటంతో పడుకునే ముందు తినడం వల్ల కొందరిలో ఎసిడిటీ లేదా యాసిడ్ రిఫ్లక్స్ సమస్యలు పెరగవచ్చు.

నిద్రపై ప్రభావం: యాపిల్‌లో సహజ చక్కెరలు ఉన్నప్పటికీ, సాధారణ పరిమాణంలో యాపిల్ తినడం వల్ల ప్రతి ఒక్కరికీ నిద్రలేమి వస్తుందని చెప్పలేం. అయితే రాత్రివేళ తిన్న తర్వాత అసౌకర్యం కలిగితే దాన్ని నివారించడం మంచిది.

ఎప్పుడు తినాలి?: ఉదయం అల్పాహారం సమయంలో లేదా మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో ఆరోగ్యకరమైన చిరుతిండిగా యాపిల్ తీసుకోవచ్చు. జంక్ ఫుడ్‌కు బదులుగా యాపిల్ తీసుకోవడం మంచి ఎంపిక.

మొత్తంగా యాపిల్ ఆరోగ్యకరమైన పండే అయినప్పటికీ, రాత్రి తినకూడదనే కఠినమైన నియమం లేదు. ఎవరికైనా యాపిల్ తిన్న తర్వాత గ్యాస్, ఎసిడిటీ లేదా ఇతర అసౌకర్యాలు కలిగితే రాత్రివేళ దాన్ని నివారించడం మంచిది. వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను బట్టి ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారువెజ్, నాన్‌వెజ్ ఆహారాల్లో ఐరన్ భిన్నంగా ఉంటుందని తెలుసా?

శరీరంలో హిమోగ్లోబిన్ తయారీకి ఐరన్ ఎంతో అవసరం. ఐరన్ లోపిస్తే అలసట, నీరసం, తలతిరగడం, శారీరక శ్రమ చేసినప్పుడు త్వరగా అలసిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. అయితే ఆహారంలో ఐరన్ ఉండటం మాత్రమే కాదు.. శరీరం దాన్ని ఎంతమేర శోషించుకుంటుందనేది కూడా ముఖ్యమే.

హీమ్, నాన్-హీమ్ ఐరన్: మాంసాహారంలో ప్రధానంగా లభించే హీమ్ ఐరన్‌ను శరీరం సులభంగా శోషించుకుంటుంది. మొక్కల ఆధారిత ఆహారాల్లో ఉండే నాన్-హీమ్ ఐరన్ మాత్రం తక్కువగా శోషించబడుతుంది. మునగ ఆకులు, మసూర్ పప్పు వంటి తక్కువ ఖర్చుతో లభించే ఆహారాలు ఐరన్‌ను అందించడంలో సహాయపడతాయి.

విటమిన్ సి కీలకం: నాన్-హీమ్ ఐరన్ శోషణను పెంచేందుకు నిమ్మకాయ, ఉసిరికాయ, జామ, నారింజ, టమాటా వంటి విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను ఐరన్ ఉన్న పదార్థాలతో కలిపి తీసుకోవాలి. ఉదాహరణకు మసూర్ పప్పు లేదా మునగ ఆకుల వంటకంలో నిమ్మరసం కలుపుకోవచ్చు.

టీ, కాఫీకి దూరంగా: ఐరన్ అధికంగా ఉన్న భోజనంతో పాటు వెంటనే టీ లేదా కాఫీ తాగడం తగ్గించాలి. వీటిలోని కొన్ని సమ్మేళనాలు ముఖ్యంగా నాన్-హీమ్ ఐరన్ శోషణకు ఆటంకం కలిగించవచ్చు.

ఇతర పోషకాలు కూడా అవసరం: రక్తకణాల ఆరోగ్యానికి ఐరన్‌తో పాటు ప్రోటీన్, ఫోలేట్, విటమిన్ బి12 వంటి పోషకాలు కూడా అవసరం. అందువల్ల పప్పులు, కూరగాయలు, పండ్లు, సంపూర్ణ ధాన్యాలు, పాలు లేదా ఇతర ప్రోటీన్ వనరులతో కూడిన సమతుల ఆహారం తీసుకోవడం మంచిది.

లోపం ఉంటే జాగ్రత్త: ఐరన్ లోపానికి ఆహారంలో ఐరన్ తక్కువగా ఉండటం మాత్రమే కారణం కాదు. శరీరంలో ఐరన్ శోషణ తగ్గడం లేదా రక్తస్రావం వంటి కారణాలు కూడా ఉండవచ్చు. ఇప్పటికే రక్తహీనత ఉన్నవారు కేవలం ఆహారంపైనే ఆధారపడకుండా వైద్యులను సంప్రదించాలి. అవసరమైతే రక్త పరీక్షల ఆధారంగా ఐరన్ సప్లిమెంట్లను వైద్యుల సూచన మేరకు తీసుకోవాలి.

# ఉదయం లేవగానే పొట్ట ఉబ్బరంగా ఉందా?

**రాత్రి ఈ తప్పులు చేస్తున్నారేమో చూడండి!**



ఉదయం నిద్రలేచిన వెంటనే పొట్ట ఉబ్బరంగా, బరువుగా లేదా బిగుతుగా అనిపిస్తుందా? రాత్రి చేసే కొన్ని ఆహారపు అలవాట్లు ఇందుకు కారణం కావచ్చు. ముఖ్యంగా ఆలస్యంగా భోజనం చేయడం, ఒకేసారి ఎక్కువగా తినడం, వేగంగా ఆహారం తీసుకోవడం, గ్యాస్‌ను పెంచే పదార్థాలు తినడం, తగినంత నీరు తీసుకోకపోవడం వంటి కారణాలతో కొందరిలో ఉదయాన్నే ఉబ్బరం కనిపించవచ్చు.

ఆలస్యంగా భోజనం చేయడం: రాత్రి పడుకునే ముందు భారీగా భోజనం చేయడం వల్ల జీర్ణవ్యవస్థపై భారం పెరిగి మరుసటి రోజు పొట్ట బరువుగా అనిపించవచ్చు. అందుకే రాత్రి భోజనాన్ని వీలైనంత ముందుగా, మితమైన పరిమాణంలో తీసుకోవడం మంచిది.

వేగంగా తినొద్దు: ఆహారాన్ని తొందరగా తినేటప్పుడు తెలియకుండానే ఎక్కువ గాలిని మింగే అవకాశం ఉంది. దీంతో గ్యాస్, పొట్ట ఉబ్బరం ఏర్పడవచ్చు. ఆహారాన్ని నెమ్మదిగా, బాగా నమిలి తినడం ఉపయోగకరం.

గ్యాస్ పెంచే ఆహారాలు: బీన్స్, కొన్ని పప్పుధాన్యాలు, క్యాబేజీ వంటి ఆహారాలు కొందరిలో గ్యాస్‌ను పెంచవచ్చు. కార్బొనేటెడ్ పానీయాలు కూడా ఉబ్బరానికి కారణమయ్యే అవకాశం ఉంది. ఏ ఆహారం తీసుకున్న తర్వాత సమస్య ఎక్కువగా వస్తుందో గమనించి, దాని పరిమాణాన్ని తగ్గించుకోవాలి.

మలబద్ధకం కూడా కారణమే: పేగుల్లో మలం ఎక్కువసేపు ఉండిపోవడం వల్ల పొట్ట ఉబ్బరంగా, బిగుతుగా అనిపించవచ్చు. తగినంత నీరు తాగడం, శారీరకంగా చురుకుగా ఉండటం, పీచు పదార్థాలను క్రమంగా పెంచడం ద్వారా మలబద్ధకాన్ని నియంత్రించవచ్చు.

ఉదయం ఏం చేయాలి?: నిద్రలేచిన తర్వాత నీరు తాగడం, కొద్దిసేపు నడవడం వంటి సాధారణ అలవాట్లు జీర్ణ ఆరోగ్యానికి సహాయపడవచ్చు. అయితే ప్రత్యేకమైన పానీయం లేదా ఇంటి చిట్కా ఉబ్బరాన్ని తప్పనిసరిగా తగ్గిస్తుందని చెప్పడానికి తగిన ఆధారాలు లేవు.

ఎప్పుడు వైద్యుడిని కలవాలి?: పొట్ట ఉబ్బరం తరచూ వస్తుంటే లేదా తగ్గకుండా కొనసాగితే నిర్లక్ష్యం చేయకూడదు. తీవ్రమైన కడుపునొప్పి, నిరంతర వాంతులు, మలంలో రక్తం, జ్వరం, కారణం లేకుండా బరువు తగ్గడం లేదా పొట్ట ఎక్కువగా ఉబ్బడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది.

రాత్రి పడుకునే ముందు యాపిల్ తింటున్నారా..?

- అయితే, ఇది మీరు తప్పక తెలుసుకోవాల్సిందే..!

రోజుకో యాపిల్ తింటే డాక్టర్‌తో పని ఉండదంటారు. యాపిల్‌లో ఫైబర్, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అయితే రాత్రి పడుకునే ముందు యాపిల్ తినడం అందరికీ అనుకూలంగా ఉండకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా జీర్ణ సమస్యలు, ఎసిడిటీ ఉన్నవారు రాత్రివేళ యాపిల్ తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

గ్యాస్, కడుపు ఉబ్బరం: యాపిల్‌లో పెక్టిన్ వంటి ఫైబర్ ఉంటుంది. రాత్రివేళ జీర్ణక్రియ కొంత మందగించడం వల్ల కొందరిలో గ్యాస్, కడుపు ఉబ్బరం, అసౌకర్యం కలిగే అవకాశం ఉంటుంది.

ఎసిడిటీ సమస్య: యాపిల్‌లో సహజ ఆమ్లాలు ఉండటంతో పడుకునే ముందు తినడం వల్ల కొందరిలో ఎసిడిటీ లేదా యాసిడ్ రిఫ్లక్స్ సమస్యలు పెరగవచ్చు.

నిద్రపై ప్రభావం: యాపిల్‌లో సహజ చక్కెరలు ఉన్నప్పటికీ, సాధారణ పరిమాణంలో యాపిల్ తినడం వల్ల ప్రతి ఒక్కరికీ నిద్రలేమి వస్తుందని చెప్పలేం. అయితే రాత్రివేళ తిన్న తర్వాత అసౌకర్యం కలిగితే దాన్ని నివారించడం మంచిది.

ఎప్పుడు తినాలి?: ఉదయం అల్పాహారం సమయంలో లేదా మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో ఆరోగ్యకరమైన చిరుతిండిగా యాపిల్ తీసుకోవచ్చు. జంక్ ఫుడ్‌కు బదులుగా యాపిల్ తీసుకోవడం మంచి ఎంపిక.

మొత్తంగా యాపిల్ ఆరోగ్యకరమైన పండే అయినప్పటికీ, రాత్రి తినకూడదనే కఠినమైన నియమం లేదు. ఎవరికైనా యాపిల్ తిన్న తర్వాత గ్యాస్, ఎసిడిటీ లేదా ఇతర అసౌకర్యాలు కలిగితే రాత్రివేళ దాన్ని నివారించడం మంచిది. వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను బట్టి ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు






హాట్ ఫోజులతో రెచ్చిపోతున్న కృతిశెట్టి..

# సర్దార్ 2'కు బిగ్ షాక్..

## - ఖాళీగా థియేటర్లు, ఏకంగా షోలు కూడా రద్దు!




తమిళ స్టార్ హీరో కార్తీ, దర్శకుడు పి.ఎస్. మిత్రన్ కాంబినేషన్‌పై ఉన్న అంచనాలు 'సర్దార్ 2' విషయంలో వర్కౌట్ కాలేదనే టాక్ వినిపిస్తోంది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'సర్దార్' మంచి విజయాన్ని అందుకోవడంతో.. దానికి సీక్వెల్‌గా తెరకెక్కిన ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా కార్తీకి తెలుగులోనూ మంచి మార్కెట్ ఉండటంతో రెండు రాష్ట్రాల్లోనూ సినిమాకు మంచి స్పందన వస్తుందని భావించారు.అయితే థియేటర్లలోకి వచ్చిన తర్వాత పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా కనిపిస్తోందని ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మొదటి రోజు నుంచే ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో 'సర్దార్ 2' విఫలమైందనే వార్తలు వస్తున్నాయి.తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రధాన నగరాలు, పట్టణాల్లో 'సర్దార్ 2' ఆక్యుపెన్సీ చాలా తక్కువగా నమోదవుతోందిముఖ్యంగా ఉదయం, మధ్యాహ్నం ఆటలకు ప్రేక్షకుల సంఖ్య మరింత తక్కువగా ఉండటంతో కొన్ని మల్టీప్లెక్స్ స్క్రీన్లలో పరిస్థితి ఆందోళనకరంగా మారినట్లు తెలుస్తోంది. కొన్ని చోట్ల టికెట్ బుకింగ్స్ కనీస స్థాయికి కూడా చేరకపోవడంతో షోలు రద్దు చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. సాధారణంగా స్టార్ హీరో సినిమా విడుదలైన తొలి రోజుల్లో మల్టీప్లెక్స్‌లలో ముందస్తు బుకింగ్స్‌తోనే మంచి సందడి కనిపిస్తుంది. కానీ 'సర్దార్ 2' విషయంలో మాత్రం అలాంటి పరిస్థితి కనిపించకపోవడం కార్తీ అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. సర్దార్ 2' విడుదలకు ముందు నుంచే అడ్వాన్స్ బుకింగ్స్ ఆశించిన స్థాయిలో లేవనే వార్తలు వచ్చాయి. సీక్వెల్ కావడంతో మొదటి భాగం విజయాన్ని బేస్ చేసుకుని భారీ ఓపెనింగ్స్ వస్తాయని భావించినా.. బుకింగ్స్‌లో మాత్రం పెద్దగా ఊపు కనిపించలేదని సమాచారం.

కార్తీకి తెలుగులో ఉన్న క్రేజ్ కూడా ఈ సినిమాకు పూర్తిస్థాయి ఓపెనింగ్స్ తీసుకురాలేకపోయిందనే చర్చ జరుగుతోంది. విడుదల తర్వాత వచ్చిన మిశ్రమ స్పందన దీనిపై మరింత ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. 'సర్దార్ 2'పై వస్తున్న ప్రధాన విమర్శల్లో సినిమా నిడివి కూడా ఒకటిగా మారింది. దాదాపు మూడు గంటల నిడివి ఉండటం, ముఖ్యంగా ద్వితీయార్థంలో కథనం నెమ్మదించడం ప్రేక్షకులకు కనెక్ట్ కాలేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.మొదటి భాగంలో ఉన్న వేగం, ఆసక్తికరమైన మలుపులను సీక్వెల్‌లో కొనసాగించడంలో దర్శకుడు పి.ఎస్. మిత్రన్ తడబడ్డారనే టాక్ కూడా సోషల్ మీడియాలో కనిపిస్తోంది. భారీ యాక్షన్ సన్నివేశాలు ఉన్నప్పటికీ.. అవి కథతో పూర్తిస్థాయిలో ముడిపడలేదని కొందరు ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. సినిమాలో కార్తీతో పాటు ఎస్.జె. సూర్య, మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్ వంటి క్రేజీ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించారు. దీంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.కాని కథ, కథనం, ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే విధానం వంటి అంశాలే చివరకు బాక్సాఫీస్ ఫలితాన్ని నిర్ణయిస్తాయని సినీ వర్గాలు అంటున్నాయి.

# టాలీవుడ్‌లో శ్రీలీల చాప్టర్ క్లోజ్..


## బాలీవుడ్‌పైనే ఫోకస్!

సినీ రంగంలో హీరోయిన్ల కెరీర్ ఎప్పుడు ఎలా మారుతుందో చెప్పడం కష్టం. ఒక్క హిట్‌తో స్టార్‌డమ్ అందుకున్న వారు.. వరుస పరాజయాలతో అవకాశాలు కోల్పోయే పరిస్థితి కూడా ఉంటుంది. ప్రస్తుతం శ్రీలీల కెరీర్ కూడా ఇలాంటి కీలక దశలో ఉన్నట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కొంతకాలం పాటు తెలుగు చిత్ర పరిశ్రమలో వరుస అవకాశాలతో దూసుకెళ్లిన శ్రీలీల.. తన డ్యాన్స్, గ్లామర్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అగ్ర హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు కూడా అందుకుంది. అయితే ఆమె నటించిన కొన్ని చిత్రాలు ఆశించిన స్థాయిలో విజయాలు సాధించకపోవడంతో ప్రస్తుతం టాలీవుడ్‌లో అవకాశాలు కొంత తగ్గినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శ్రీలీల తన కెరీర్‌కు కొత్త దిశను ఎంచుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే వైద్య విద్యను పూర్తి చేసిన ఆమె.. ఇక పూర్తిస్థాయిలో సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా బాలీవుడ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడంతో పాటు అక్కడే కెరీర్‌ను బలంగా నిర్మించుకోవాలని భావిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్‌పై ఫోకస్ పెంచిన శ్రీలీల.. అందుకు అనుగుణంగా హైదరాబాద్ నుంచి ముంబైకి మకాం మార్చినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తూ హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా తనకు బాలీవుడ్‌లో మంచి గుర్తింపు తీసుకొస్తుందని శ్రీలీల ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇకపై సౌత్ సినిమాలతో పాటు బాలీవుడ్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



# గోవిందుడిగా రవిమోహన్..

## మంచు మనోజ్ 'వడ్డీ కాసులవాడ' నుంచి ఫస్ట్ లుక్ విడుదల!





టాలీవుడ్ రాకింగ్ స్టార్ మంచు మనోజ్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'వడ్డీ కాసులవాడ'. తేజ్ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్, ఏటీవీ ఒరిజినల్స్ బ్యానర్లపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ ఒక ఆసక్తికరమైన అప్‌డేట్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్న జయరవి బర్త్‌డే నేడు. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను పంచుకున్నారు.ప్రతి ఒక్కరి హృదయాల్లో కొలువై ఉండే శ్రీ గోవిందుడి (శ్రీనివాసుడి) దివ్య పాత్రలో నటిస్తున్న రవిమోహన్‌కు చిత్ర యూనిట్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేసింది. ఈ ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌లోకి ఆయనను స్వాగతించడం చాలా సంతోషంగా ఉందని మేకర్స్ పేర్కొంటూ 'ఓం నమో వేంకటేశాయ' అంటూ బర్త్‌డే విషెస్ తెలిపారు. ఈ చిత్రానికి ప్రసాద్ మూరెళ్ల సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఆర్ట్ కొల్లా ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. అలాగే కో-ప్రొడ్యూసర్లుగా దయా పన్నెం, అజయ్ సుంకర, కిషోర్ గరికపాటి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వైవిధ్యమైన కథాంశంతో రూపుదిద్దుకుంటున్న ఈ పాన్-ఇండియా చిత్రంపై ప్రస్తుతం ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ఎట్టకేలకు సెన్సార్ పూర్తి చేసుకున్న ప్రశాంత్ నీల్ '418'..

-సెప్టెంబర్ 18న గ్రాండ్ రిలీజ్

అగ్ర దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పిస్తున్న తొలి హర్రర్ థ్రిల్లర్ సినిమా '418'. కన్నడ దర్శకుడు కీర్తన్ నడగౌడ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మించారు. చాలా రోజుల నుంచి సెన్సార్ సమస్యలు ఎదుర్కోంటున్న ఈ చిత్రం ఎట్టకేలకు సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుందిసెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి 'ఏ' సర్టిఫికేట్ జారీ చేసింది. భయానక హర్రర్ అంశాలతో తెరకెక్కిన ఈ సినిమాతో ప్రేక్షకులకు అసలైన భయం ఏంటో చూపించబోతున్నామని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు హర్రర్ సినిమాలను చూసి నవ్వుకున్నది చాలు.. ఇక భయపడే సమయం వచ్చింది అంటూ చిత్ర యూనిట్ పేర్కొంది. సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు దినేష్ దివాకర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. సంచలన విషయాలతో కూడిన ఈ భయానక చిత్రం సెప్టెంబర్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.




The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.